



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 46 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 1 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -46 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 1 SATURDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## పోస్టల్ బ్యాలెట్లపై ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం..

అమరావతి: ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల వేళ పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు వ్యవహారం కాకరేపుతోంది. రాష్ట్రంలో ఈసారి నమోదైన పోస్టల్ బ్యాలెట్ల డిక్లరేషన్ పై ఆర్వో సంతకం ఉంటే సరిపోతుందని, సీల్, హోదా వివరాలు అక్కర్లేదంటూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇవాళ వాదనలు పూర్తి చేసింది. రేపు దీనిపై తీర్పు వెలువరించనుంది. అయితే ఎగ్జిట్ పోల్స్ వెలువరిస్తున్న వేళ హైకోర్టు తీర్పు రానుంది. రాష్ట్రంలో ఈసారి ఎన్నడూ లేనంత స్థాయిలో భారీగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరిగింది. దీంతో ఇది కచ్చితంగా తమకు వ్యతిరేకంగా ఉందని భావిస్తున్న అధికార వైసీపీ.. ఇందులో లొసుగుల్ని వెతికేపనిలో పడింది. అదే



సమయంలో ఈసీ పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ పై ఆర్వో సంతకం ఉంటే సరిపోతుందని, సీల్, హోదా వివరాలు అవసరం లేదని తేల్చేయడంతో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఇక్కడే ఎందుకు మినహాయింపు ఇచ్చారంటూ ఈసీ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించింది. ఇవాళ హైకోర్టులో పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు వ్యవహారంపై వాడీవేడిగా వాదనలు సాగాయి. అనంతరం రేపు సాయంత్రం 6 గంటలకు తీర్పు వెలువరిస్తామని హైకోర్టు తెలిపింది. అయితే రేపు సాయంత్రం 6 గంటలకు ఎన్నికల పోలింగ్ పై ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. అదే సమయంలో హైకోర్టు తీర్పు కూడా వస్తే దీనిపై వైసీపీ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది. ముఖ్యంగా ఎగ్జిట్ పోల్స్ వైసీపీకి అనుకూలంగా ఉంటాయా, ప్రతికూలంగా ఉంటాయా అన్న చర్చ కూడా జరుగుతోంది.

## జూన్ 3 సాయంత్రం నుండి జిల్లాలో 144 సెక్షన్ కఠినంగా అమలు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 31 : జూన్ 3న సాయంత్రం నుండి జిల్లాలో 144 సెక్షన్ కఠినంగా అమలుపరచడం జరుగుతుందని, చీరాల, బాపట్ల, రేపల్లె, అద్దంకి లలో జూన్ 3న సాయంత్రం నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు దుకాణాలు, హోటళ్ళు ఇతర వ్యాపార సముదాయాలు తెరవడానికి వీలు లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి వివరించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. అక్కడక్కడ చిన్నచిన్న ఘర్షణలు చెలరేగినప్పటికీ వాటిని సమర్థవంతంగా కట్టడి చేయడంలో సఫలీకృతం అయ్యారన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉంటే వారిని గుర్తించి బైండవర్ చేయాలన్నారు. గతంలో ఘర్షణలకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, మరల వారు ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా వారిపై నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో జూన్ 3 వ తేది సాయంత్రం నుండి 144 సెక్షన్ కఠినంగా అమలుపరచాలని, చీరాల, బాపట్ల, అద్దంకి, రేపల్లె లలో మరింత కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. **(మిగతా 2వ పేజీలో)**

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరాలు వెల్లడించాలి

### గవర్నర్‌ను కలిసిన భాజపా బృందం



విజయవాడ: భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో 11 మంది నేతల బృందం శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలిసింది. 13 అంశాలపై గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆర్‌బీఐ జాబితా ప్రకారం తెచ్చిన మొత్తం అప్పులు, గుత్తేదారులకు చెల్లించాల్సిన బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు ప్రకటించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. "వైకాపా ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అడ్డగోలుగా అప్పులు తెచ్చింది. గ్రామాల్లో పనులు చేసిన సర్పంచ్‌లు, గుత్తేదారులకు బిల్లులు కూడా ఇవ్వలేదు. కేంద్రం గ్రామీణాభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారు. మద్యంపై భవిష్యత్‌లో వచ్చే ఆదాయాన్ని కూడా చూపి అప్పులు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగే హక్కు గవర్నర్‌కు ఉంది. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల వివరాలు కావాలని కోరాం. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా నచ్చిన వచ్చిన వారికి ఇష్టారాజ్యంగా బిల్లులు చెల్లించారు" అని పురందేశ్వరి ఆరోపించారు.

## ఎన్నికల సీఈవో పై పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు..!

అమరావతి: ఏపీలో ఎన్నికల సంఘం నిర్ణయాల పై వైసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కూటమి పార్టీల నేతల సూచనల మేరకు అధికారులు పని చేస్తున్నారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల మీద టీడీపీ అభ్యర్ధన మేరకు సీఈవో తీసుకున్న నిర్ణయం పైన వైసీపీ కోర్టును ఆశ్రయించింది. ఇప్పుడు ఇదే వ్యవహారం పైన వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని ఎన్నికల ప్రధానాదికారి మీనా పైన కీలక వ్యాఖ్యలు చేయటం వివాదాస్పదంగా మారుతోంది.

**ఇష్టానుసారం నిర్ణయాలు:** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో అధికారి సీలు లేకున్నా చెల్లుతుందని సీఈఓ జారీ చేసిన సర్క్యులర్ చట్ట విరుద్ధమన్నారు. సీలు, హోదా(డిజిగ్నేషన్) లేకపోయినా ఫర్వాలేదని, స్పెసిమెన్ సిగ్నేచర్ అనుమానం వస్తే జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో ధ్రువీకరిస్తే సరిపోతుందని చెప్పారని, ఈ లెక్కన ప్రతి జిల్లా నుంచి వెయ్యికి పైగా స్పెసిమెన్ సిగ్నేచర్‌లను ధృవీకరించుకోవడం సాధ్యమేనా అని ప్రశ్నించారు.

**నిర్ణయం సరికాదు :** 13 ఏ, 13 బి పోస్టల్ బ్యాలెట్‌లు ఇస్తారని, దానికి గెజిటెడ్ ఆఫీసర్ సర్టిఫికెట్ ఇస్తారని, ఫారం 12 ఏ అనేది ఎక్కడ నుండి వచచ్చిందని ప్రశ్నించారు. ఎంతో బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న సీఈవో ఎవరికి మేలు చేకూర్చాలని ఇలాంటి నిర్ణయం తీసుకున్నారో చెప్పాలన్నారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తే కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా



ఒకే చెప్పిందని, దేశంలో ఒకలా.. రాష్ట్రంలో మరోలా నిబంధన ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. చివరికి కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేస్తే ఆ మెమోను సీఈఓ వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారన్నారు.

**ఉద్దేశపూర్వకంగానే :** ఆయన తప్పుడు నిర్ణయం తీసుకున్నట్లు దీనిద్వారా స్పష్టమైందని, ఎవరి కోసం ఆ తొందరపాటు నిర్ణయం తీసుకున్నారని నిలదీశారు. చంద్ర బాబు బీజేపీతో కలిసి ఎన్ని కుట్రలు చేసినా ఫలించవని చెప్పారు. టీడీపీ ఎన్డీఏతో కలిసి చట్టాలను చుట్టాలుగా మార్చుకుందని, ప్రజలు దీనిని గమనించాల న్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అంగీకారంపైనా పోరాటం చేస్తామని, చివరకు న్యాయమే గెలుస్తుందనే నమ్మకం తమకుందని వెల్లడించారు. టీడీపీ, బీజేపీ నేతలపై కేసులు పెట్టొద్దని కలెక్టర్లు, ఆర్వోలను బెదిరిస్తున్నారని, వైయస్ఆర్‌సీపీ నాయకులపై సాధ్యమైనంత వరకు కేసులు ఎక్కువ పెట్టాలని ఆదేశాలు ఇస్తున్నారని పేర్ని నాని చెప్పుకొచ్చారు.

## 'జూన్ 2న లొంగిపోతా.. నా తల్లిదండ్రులు జాగ్రత్త': కేజ్రీవాల్ ఉద్వేగం

దిల్లీ: ఎన్నికల ప్రచారం నిమిత్తం మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ .. జూన్ రెండున తిరిగి లొంగిపోనున్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జైల్లో తనను ఎన్ని వేధింపులకు గురిచేసినా తలవంచనని తన మద్దతుదారులకు వెల్లడించారు. "జూన్ రెండున నేను లొంగిపోవాల్సి ఉంది. ఈసారి ఎంతకాలం జైలులో ఉంటానో తెలియదు. నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు నేను జైలుకు వెళ్తున్నాను. అందుకు గర్వంగా ఉంది. వారు నన్ను అణచివేయడానికి ప్రయత్నించారు. జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుకున్నారు. అరెస్టయినప్పుడు 70 కేజీలు ఉన్నాను. అక్కడున్న సమయంలో ఆరు కేజీలు తగ్గిపోయాను. బయటకువచ్చిన తర్వాత ముందులాగా బరువు పెరగలేదు. దాంతో కొన్ని పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అంతర్గతంగా ఉన్న ఆరోగ్య



పరిస్థితికి ఇది ఒక సంకేతం కావొచ్చని వారు అనుమాని స్తున్నారు" అని వెల్లడించారు. ఆదివారం మధ్యా హ్నం మూడు గంటలకు ఇంటినుంచి బయల్దేరి, పోలీసుల ముందు లొంగిపోతానని కేజ్రీవాల్ చెప్పారు. "ఈసారి తనను ఇంకా వేధింపులకు గురిచేసేలా ప్రయత్నాలు జరగొచ్చు. నేను జైలుకెళ్లిన తర్వాత.. మీ (ప్రజలు) గురించే ఎక్కువ ఆలోచిస్తాను. ఈ సమయంలో మీకు ఒక హామీ ఇస్తున్నాను. మీకు అందుతున్న సేవల్లో ఎలాంటి మార్పు ఉండదు. త్వరలో నా తల్లులు, సోదరీమణు లకు రూ. 1,000 అందుతాయి. ఒక కుమారుడిలా నేను మీకోసం పనిచేశాను. ఈరోజు మీకొక అభ్యర్థన చేస్తున్నాను. అనారోగ్యంతో ఉన్న నా తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోండి" అని కోరారు. మద్యం కుంభకో ణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ..కోర్టు షరతు లతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే దానిపై ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచిం చింది. ప్రస్తుతం దిల్లీ కోర్టులో రెగ్యులర్, మధ్యంతర బెయిల్ కోసం ఆయన వేసిన పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి.

## జగన్ గెలుపుపై హైకమాండ్‌కు షర్మిల నివేదిక – ఫుల్ క్లారిటీ..!

అమరావతి : ఏపీలో అధికారం దక్కేదెవరికి. ఎన్నికల్లో హోరా హోరీగా పోరాటం చేసిన ప్రధాన పార్టీలు గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ పైన భారీ అంచనాలు ఉన్నాయి. జూన్ 4న ఎన్నికల పలితాలు వెల్లడి కానున్నాయి. జాతీయ స్థాయిలోనూ ఏపీ ఫలితాల పైన ఆసక్తి కనిపిస్తోంది. బీజేపీ తో టీడీపీ, జనసేన జత కట్టటంతో..జగన్ గెలిచే ఎంపీ సీట్ల పైన కాంగ్రెస్ ఆరా తీస్తోంది. పీసీసీ నుంచి నివేదిక కోరింది. ఏపీలో జగన్ గెలిచే సీట్ల పైన కాంగ్రెస్ నాయకత్వానికి పంపిన నివేదికలో కీలక అంశాలు ఉన్నట్లు సమాచారం.

**ఏపీలో ఫలితాలు :** ఏపీలో ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిగా మూడు పార్టీలు కలిసి పోటీ చేసాయి. కాంగ్రెస్ వామపక్షాల కూటమిగా బరిలో నిలిచాయి. వైసీపీ సింగిల్ గా పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఎన్డీఏ కూటమి – వైసీపీ మధ్య ప్రధానంగా పోటీ సాగినట్లు ఎన్నికల సరళి స్పష్టం చేస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్



ఓటింగ్ పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఏపీలో బీజేపీ తో టీడీపీ, జనసేన కలవటంతో..జాతీయ స్థాయిలో నూ ఏపీ ఫలితాల పైన ఆసక్తి కనిపిస్తోంది. ప్రధానంగా ఏపీలో ఎంపీ సీట్ల పైనే ఫోకస్ కనిపిస్తోంది.

**జగన్ అంచనా వెనుక :** ఏపీలో గెలుపు పైన జగన్ ధీమాతో ఉన్నారు. 2019 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. 151 అసెంబ్లీ, 22 ఎంపీ సీట్ల కంటే ఎక్కువ గెలుస్తామని విశ్వాసంతో ఉన్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు సైతం తమ గెలుపు పైన నమ్మకంతో కనిపిస్తున్నారు. రాష్ట్రంలోని 25 ఎంపీ సీట్లలో ఎవరు ఎక్కువ సీట్లు గెలుస్తారనే చర్చ మొదలైంది. జగన్ మెజార్టీ ఎంపీ సీట్లు గెలిచినా..బీజేపీకి మద్దతిచ్చే అవకాశం ఉండదని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉండటంతో..జగన్ స్వతంత్రంగానే ఉండే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు.

**పార్టీకి ఏపీ నేతల నివేదిక :** ఇక..ఏపీలో ఎన్నికల ఫలితాల పై కాంగ్రెస్ ముఖ్యుల నుంచి హైకమాండ్ నివేదిక కోరింది. షర్మిల ద్వారా ఆ నివేదిక ఢిల్లీ చేరింది. వైఎస్సార్ హయాంలో కీలక పాత్ర పోషించిన పార్టీ సీనియర్ ఏపీ ఫలితాల పైన తన అంచనాలను పార్టీ ముఖ్యులకు నివేదించినట్లు సమాచారం. జగన్ వైపే సానుకూలత ఉందని నివేదించినట్లు విశ్వసనీయ సమాచారం. జగన్ కాంగ్రెస్ కు మద్దతిచ్చే అవకాశం కనిపించటం లేదని ఆ నేత ఢిల్లీ ముఖ్యులకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అదే సమయంలో కడపలో షర్మిల ప్రభావం పైనా ఆరా తీసారని చెబుతున్నారు. దీంతో..ఫలితాల్లో జగన్ గెలిచే ఎంపీ సీట్ల ఆధారంగా ఢిల్లీలో కీలక నిర్ణయాలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

## వడగాల్పులకు 54 మంది మృత్యువాత..!

### కేంద్రం ఎమర్జెన్సీ విధించాలని కోర్టు సూచన...

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత కొనసాగుతోంది. పలు రాష్ట్రాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డులు బద్దలు కొడుతున్నాయి. ఈసారి ముఖ్యంగా ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్ని వడగాల్పులు మంట పుట్టిస్తున్నాయి. దీంతో జనం ప్రాణాలు అరచేత్తో పట్టుకుని ఇళ్లలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇప్పటికే వరకూ వడగాల్పుల కారణంగా దేశంలో 54 మంది చనిపోయినట్లు కేంద్రం తెలిపింది. ఢిల్లీ, పంజాబ్, ఒడిశాలో వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉందని భారత వాతావరణ విభాగం చెబుతోంది. ఒక్క ఒడిశాలోని సుందర్ గఢ్ లోనే గత 24 గంటల్లో వడగాల్పులకు 12 మంది చనిపోయినట్లు ఐయాన్స్ వార్తా సంస్థ తెలిపింది. జార్ఖండ్ లోని పాలమూ జిల్లాలో ఓ మహిళ సహా నలుగురు చనిపోయినట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. రాష్ట్రంలో గరిష్ట స్థాయిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. బీహార్ లోనూ వడగాల్పుల కారణంగా 8 మంది చనిపోయారు. రాజ



స్థాన్ లో వడగాల్పుల తీవ్రత దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించాలని రాజస్థాన్ హైకోర్టు కేంద్రానికి సూచించింది. వడగాల్పుల నుంచి ప్రజల్ని కాపాడటానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం సరిపోవడం లేదని కోర్టు అభిప్రాయపడి ంది. ఈ నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకొని ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఎమర్జెన్సీ ప్రకటించాలని సూచించింది. మరో రెండు రోజుల్లో వడగాల్పుల తీవ్రత తగ్గవచ్చని భావిస్తున్నారు. దీంతో పలు రాష్ట్రాలు ఎల్లో అలర్ట్ జారీ చేస్తున్నాయి.

# ఎడిటోరియల్

## తెలంగాణాలో.. బీజేపీ విస్తరించడానికి కారణం ఎవరు..?

మూడు దశాబ్దాల కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వామపక్ష, విప్లవ ఉద్యమాల ప్రభావం చాలా ఉండేది. ముఖ్యంగా యువతీ యువకులు ఈ భావజాలానికి ఆకర్షితులై విప్లవ ఉద్యమాల్లో చురుగ్గా పనిచేసి ప్రజల మన్ననలు పొందేవారు.అందుకే ప్రజల బాధల విముక్తి కోసం జరిగే పోరాటాలకు ప్రజల మద్దతు బలంగా ఉండేది. ప్రజల్లో సైతం వామపక్ష ఉద్యమకారుల ద్వారా తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా ఉండేది. కానీ తెలంగాణ సమాజం పలు కారణాల వల్ల మారుతోంది.. బీజేపీకి టోకున మద్దతు పలికే స్థాయికి రాష్ట్రం పరిణమిస్తోంది.1990-2000 మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వామపక్ష ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేసి, నిర్బంధాలను అమలు చేశాయి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి చైతన్య పూరిత భావనలకు, ప్రజా ఉద్యమాలకు దూరం చేశాయి. మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రారంభం, గ్రామ గ్రామాన జేఏసీల ఏర్పాటు, టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం జరిగాక.. నీళు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత మేధావి వర్గం, యువకులు, కవులు, కళాకారులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సబ్బండ వర్గాలను మేలుకొలిపి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరుబాట చేశారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో అసాధ్యం అనుకున్న రాష్ట్ర సాధనను సుసాధ్యం చేశారు.

చాపకింద నీరులా ఆ పార్టీ..

స్వరాష్ట్రం సిద్ధించాక ఏర్పడిన నూతన ప్రభుత్వం.. కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ వచ్చింది. కానీ అప్పటివరకు చైతన్యపూరిత తెలంగాణ సమాజంపై అనధికారిక నిర్బంధాన్ని విధించింది. ప్రజా ఉద్యమాల వేదికైన ధర్నా చౌక్‌ను ఎత్తేసింది. స్వరాష్ట్రం ఏ ఉద్యమాల నుండి వచ్చిందో.. ఆ ప్రజాఉద్యమాలపై కేసీఆర్ నిర్బంధం విధించడం ప్రజలు హర్షించలేదు. ఎందుకంటే.. తెలంగాణ సమాజం తిండి లేకుండా భరిస్తుంది కానీ నిర్బంధాన్ని సహించదు. ఆధిపత్య భావజాలాన్ని భరించదు. వాటి నుండి విముక్తి కోసం పోరాడుతుంది.రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణలో ప్రధానంగా టీఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు చురుగ్గా ఉండేవి. దేశవ్యాప్తంగా బీజేపీప్రభావం చూపేది. స్వరాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పార్టీ ఫిరాయింపుల వలన కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బలహీనపడ్డాయి. అలాగే ప్రజాస్వామిక, ఉద్యమ సంఘాలపై టీఆర్ఎస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి అనేక ప్రజా ఉద్యమాలను అణచివేయడంతో వామపక్ష భావజాలంతో పనిచేస్తున్న కార్మిక, కర్షక, ఉపాధ్యాయ సంఘాల ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఏర్పడిన శూన్య వాతావరణాన్ని బీజేపీ తన భావజాల వ్యాప్తికి అనుబంధ సంఘాలతో విశేషంగా కృషిచేసి గ్రామీణ ప్రాంతాల్లో తన ఓటు బ్యాంకు పెంచుకునే ప్రక్రియ చేపట్టింది. క్రమంగా చాప కింద నీరులా బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా యువతలో పట్టు సాధించడం మనం గమనించవచ్చు.

హిందూ వర్గంపై పట్టు కోసం..

ఆ భావజాల వ్యాప్తి నిరోధానికి కృషి చేయాల్సిన వామపక్ష పార్టీలు, కార్మిక, కర్షక, ఉపాధ్యాయ ఉద్యమ సంఘాలు గత దశాబ్ద కాలంలో నాటి ప్రభుత్వం విధించిన నిర్బంధంలో ఉండిపోయాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పరోక్షంగా బీజేపీ ఎదగడానికి దోహదం చేశాయి. రాష్ట్రంలో బీజేపీ ఉధృతంగా తన భావజాల వ్యాప్తి చేస్తూ తెలంగాణ సమాజంలో అత్యధికంగా ఉండే హిందూ సామాజిక వర్గంపై పట్టు సాధించడం కోసం గ్రామా గ్రామాల్లో హిందూ ఉత్సవాలను విగ్రహాల ప్రతిష్ఠాపనలను తన అనుబంధ సంఘాలతో చేయించి రాష్ట్రంలో మెల్లమెల్లగా పార్టీ ప్రజలకు చేరువయ్యేలా చేసింది. దానికి తోడు దేశంలోనే తన సైద్ధాంతిక భావజాల వ్యాప్తికి సోషల్ మీడియా వినియోగించి.. యువకులు, మధ్యతరగతినీ తనకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ సఫలం అయింది. ఇలా గతంలో ఉద్యమ భావజాలం, సామాజిక స్పృహ చైతన్యపురిత భావజాలం కలిగిన తెలంగాణ ప్రజల్లో యువకులు, మధ్యతరగతి ఉద్యోగులు ప్రజలు నిదానంగా ఆ భావజాలానికి దూరమై బీజేపీ సైద్ధాంతిక భావజాలానికి దగ్గరయ్యారు. బీజేపీ రాష్ట్రంలో తీసుకున్న ఇలాంటి చర్యల వలన మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో.. రాష్ట్రంలో ఆ పార్టీ గతంతో పోల్చుకుంటే..ఈ సారి ఓట్ బ్యాంకు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. బీఆర్ఎస్ ఓటు షేరింగ్ బీజేపీకి టర్న్ అవుట్ అయినట్టుగా క్షేత్ర స్థాయి పరిస్థితిని చూస్తే మనకు అవగతం అవుతుంది.

పార్లమెంట్ ఫలితాల తర్వాత..

ఏది ఏమైనా తెలంగాణ ఓటర్లలో కీలకమైన యువత, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళల భావజాలంలో మార్పు వచ్చినట్టుగా స్పష్టంగా కనబడుతుంది. వామపక్ష భావజాలానికి, ప్రజా ఉద్యమాలకు పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రజలు ఆ భావజాలానికి దూరం అయ్యారు. పట్టణ ప్రాంత మెజారిటీ ప్రజలు ఉద్యమాలకు, సామాజిక స్పృహకు దూరమై, వ్యక్తి పూజ ప్రభావానికి లోనై బీజేపీకి అండగా నిలిచారు. దీనికంతటికి గత పాలకులు, వామపక్ష భావజాల పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర సామాజమే బాధ్యులు. ప్రజల్లో బీజేపీ సైద్ధాంతిక భావజాలానికి దగ్గరయ్యారని చెప్పడానికి పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే.. ప్రజల మనోభావాలకు సంకేతాలు కానున్నాయి. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి. ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు ప్రజా ఉద్యమాలను నిర్మించడానికి మరింతగా చెమటోడ్చాల్సిన అవసరం ఉంది. ప్రజలతో మమేకమైతేనే పార్టీల అస్తిత్వం కొనసాగుతుంది.

# జూన్ 3 సాయంత్రం నుండి జిల్లాలో 144 సెక్షన్ కఠినంగా అమలు

(మొదటి పేజీ తరువాయి)

దుకాణాలు, హొటళ్ళు ఇతర వ్యాపార సముదాయాలు తెరవడానికి వీలు లేదన్నారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ఇంటివద్ద, పార్టీ కార్యాలయాల వద్ద కంచ, బ్యారిగెట్స్, స్టాపర్స్ లు ఏర్పాటు చేసి కార్యకర్తలు, ఇతర ప్రజలు ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 1 నుండి 5వ తేదీ వరకు హొటల్లు, లాడ్జిలు, రిసార్ట్స్ లను తరచూ తనిఖీ చేయాలని, వాటిలో బస చేసే వారి యొక్క వివరాలను తెలుసుకోని, ఎవరైనా ఘర్షణలకు పాల్పడానికి అవకాశం ఉన్నవారు, గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైనా ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 1 నుండి జిల్లాలో షాడో పార్టీలను ఏర్పాటు చేయాలని, వీరు రాజకీయ పార్టీల అభ్యర్థులను ఎప్పటికప్పుడు అనుసరిస్తూ ఒకే సమయంలో రెండు పార్టీల అభ్యర్థులు ఒకే ప్రదేశంలో చేరుకునే అవకాశం ఉన్న, ఎదురుపడే అవకాశం ఉన్న వెంటనే సంబంధిత స్టేషన్ ఎస్హెచ్ఓ కు సమాచారం అందించాలని, అభ్యర్థుల ఇంటి వద్దకు, పార్టీ కార్యాలయాలకు కార్యకర్తలు, ప్రజలు చేరుకుంటే దానికి సంబంధించిన సమాచారాన్ని ఎస్.హెచ్.ఓ కు తెలియజేయాలన్నారు. వెంటనే స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు అప్రమత్తంగా వ్యవహరించి ఘర్షణలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ ఏజెంట్లతో డిఎస్పీలు సమావేశాలు నిర్వహించి కౌంటింగ్ రోజున వారు ఎలా వ్యవహరించాలి, చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై తీసుకునే చర్యల గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారు గొడవలు పడే అవకాశం ఉంటుంది కనుక బహిరంగ ప్రదేశాలలో ఎవరు మద్యం సేవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై స్పెషల్ రైడ్ లు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలను పోలీస్ అధికారులు తరచు సందర్శిస్తూ ఉండాలన్నారు. ఆ ప్రాంతాలలో పికెట్లను ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. చీరాల, బాపట్ల నియోజకవర్గాలలోని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టులలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి రాళ్ళు, ఇనుప రాడ్లు, కర్రలు ఇతర వస్తువులు, మారణాయుధాలు ఉంటే ఆ వాహనాన్ని సీజ్ చేసి పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలీస్ సిబ్బంది లాఠీ, హెల్మెట్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు. నాకాబంధీ నిర్వహించి సీజ్ చేయబడిన వాహనాలను కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు విడుదల చేయరాదని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెక్ చేసి రిలీజ్ ఆర్డర్ ఇచ్చిన తర్వాత మాత్రమే వాటిని సంబంధిత వ్యక్తులకు అందజేయాలన్నారు. ఎన్నికల సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తద్వారా చెదురుమదురు ఘటనలో మినహా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని జిల్లా ఎస్పీ పోలీస్ అదికారులు సిబ్బందిని అబినందించినారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కూడా జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని, జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలు ఎవరు కూడా రాజకీయ పార్టీల అభ్యర్థుల ఇంటి వద్దకు, పార్టీ కార్యాలయాలకు వెళ్ళవద్దని, ఎన్నికల కౌంటింగ్ ముందు, కౌంటింగ్ రోజు, ఆ తరువాత రోజు పోలీస్ ఆదేశాలను మీరి గుంపులుగా చేరిన అవాంఛనీయ ఘటనలు, ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 5 డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని చీరాల, బాపట్ల, అద్దంకి, రేపల్లె ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే ఆ ప్రాంతాలలో డ్రోన్లను ఎగురవేసి వాటి సహాయంతో ఘర్షణలకు పాల్పడిన వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యడం జరుగుతుందని, రౌడీషీట్ కూడా తెరవడం జరుగుతుందని హెచ్చరించారు. కౌంటింగ్ రోజు అభ్యర్థులు ఏజెంట్లను మాత్రమే వెంటపెట్టుకొని కౌంటింగ్ సెంటర్ వద్దకు చేరుకోవాలన్నారు. ఇతరులను తీసుకొని రావద్దని, ఒకవేళ ఎవరైనా వచ్చిన వారిని పంపించి వేయడం జరుగుతుందని, బాపట్ల పట్టణంలో ఎక్కడ ఉండడానికి వీలు ఉండదని, కావున ప్రజలు గమనించి ఎవ్వరు వారి ఇళ్లను వీడి కౌంటింగ్ సెంటర్ కు రావద్దని ఎస్పీ సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు వచ్చు ఏజెంట్లుకు సంబంధిత అధికారుల నుండి జారీ చేయబడిన గుర్తింపు కార్డు, ఫామ్ 18 తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అవి లేకుండా కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమతించడం జరగదన్నారు. కౌంటింగ్ కేంద్రాలలోకి మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. వాటిని క్లాక్ రూమ్ లోనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో 200 మీటర్ల పరిధిలో అభ్యర్థులను ఏజెంట్లను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఏజెంట్లు అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రంలో ఘర్షణలకు పాల్పడిన, ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేసి రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు. ఒకసారి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లిన ఏజెంట్ ను కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు బయటకి పంపడం కుదరదన్నారు. ఎవరైనా ఎక్కడైనా ఘర్షణలకు అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు వచ్చిన వాహనాలను పోలీసు అధికారులు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలుపుకోవాలన్నారు. సంబంధిత అధికారులు జారీ చేసిన పాసులు ఉన్న మీడియా మిత్రులను అనుమతించడం జరుగుతుందని పాసులు లేని వారిని కౌంటింగ్ కేంద్రాల వద్దకు అనుమతించడం జరగదని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్, చీరాల డిఎస్పి బి.ప్రసాద్, రేపల్లె డి.ఎస్.పి టి మురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఇతర అదికారులు పాల్గొన్నారు.

# రోహిణి కార్తిలో దంచి కొడుతున్న ఎండలు

## దాహార్తి తీర్చుకుంటున్న "వానరుడు"



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) మే 31 : రామసముద్రం మండల దంచి కొడుతున్న ఎండలు ఎండలకు తట్టుకోలేక ప్రజలు సిద్ధపణియాలు కొబ్బరి బొండాలు తాగి వాటి వల్ల కాస్త ఉపశమనం పొందుతున్నారు. ప్రజలే గాక మండల హెడ్ క్వార్టర్ లోని ఓ కూల్డ్రింక్ షాప్ నందు వానరుడు ఎంచక్కా కూల్ డ్రింక్ తెచ్చుకొని ప్రశాంతంగా కూర్చొని బాటిల్ పైకెత్తి తాగుతుంది.దాన్ని చూసిన ప్రజలు పాపం దప్పికి తాగుతుంది. నీళ్లు దొరకక్క మూగజీవాలు ఇలా తాగుతున్నాయి అయ్యో పాపం అని అనుకున్నారు.

# ఏఈ ప్రతాప్ రెడ్డి సేవలు మరువలేనివి

## ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) మే 31 : ఆర్ డబ్ల్యూ ఎస్ లో ఏఈ గా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న ప్రతాప్ రెడ్డి సేవలు మరువలేనివని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు , ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలోని స్థానిక పిజిఆర్ కళ్యాణమండపంలో ప్రతాపరెడ్డి పదవి వివరణ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమే నన్నారు.ప్రతాప్ రెడ్డిశేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు. ప్రతాప్ రెడ్డి పదిమందికి సాయం చేసే గుణం కలవాడని అన్నారు. భవిష్యత్తులో ప్రతాప్ రెడ్డి అన్ని విధాల మండలానికి సహకారం అందించాలన్నారు.అనంతరం ప్రతాపరెడ్డి దంపతులను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంబాబత్తిన రెడ్డయ్య,ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి,వైఎస్ఆర్సిపి యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవిరాజు,సుబ్బయ్య పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి లో సంచలనం రేకెత్తించిన శేషాద్రి హత్య కేసులో ఏడుగురు అరెస్ట్



రాయల్ జర్నలిజం ( మదనపల్లె ) మే 31 : పట్టణం అనపగుట్ట,శ్రీవారి నగర్ కాలనీ లో ఈ నెల 25 తేదిన మదనపల్లి లో సంచలనం రేకెత్తించిన రామారావు కానీకి చెందిన పుంగనూరు శేషాద్రి అలియాస్ శేషు(32) దారుణ హత్య కేసులో నిందితులను ఎట్టికేలకు పోలీసులు శుక్రవారం ఏడుగురిని అరెస్టు చేశారు.కుల సంఘాల నేతల మధ్య భూకబ్జాలు, భూ దందాలు, సెటిల్మెంట్లు విచ్చలవిడిగ దాడులకు పాల్పడడం, కొట్టడం కులాన్ని, సంఘాలను అడ్డం పెట్టుకుని వేధింపులకు గురి చేయడం, అట్రాసిటీ కేసులు పెట్టడం వంటివి చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న కొందరిలో రెండు వర్గాల మధ్య ఆధిపత్యపోరు తారస్థాయికి చేరింది. ఈ క్రమంలోనే పుంగనూరు శేషాద్రిని ప్రత్యర్థులు ఈనెల 25న అతి దారుణంగా కత్తులు, కొడవళ్లతో హత్య చేసిన సంగతి తెలిసిందే.ఈ కేసులో క్రైమ్ నెంబర్ 152/2024 కేసు నమోదు చేసిన మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి, టూ టౌన్ సీఐ యువరాజు, వన్ టౌన్ సీఐ పల్లి భాష, తాలూకా సిఐ శేఖర్, రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య తదితరులు తమదయిన స్టయిల్లో కేసును లోతుగా దర్యాప్తు చేపట్టి రాబడిన పక్కా సమాచారంతో నిందితులను అరెస్టు చేసి ఇన్నోవా బైకులు ఆటోలను సీజ్ చేసినట్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# క్యాన్సర్ బాధితునికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థిక సాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల) మే 31 : బాపట్ల 12 వార్డు మరియరాణి కాలనీ లో అద్దెకు నివాసం ఉంటున్న పొగడ్త ఆదిశేషు అను అతను వృత్తి రీత్యా రిక్షాలో పాత ఇనుప సమాను, పాత పేపర్ లకు ఉల్లిపాయలు అమ్ముతూ తను కుటుంబాని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఐతే గత కొంత కాలంగా క్యాన్సర్ మహమ్మారి వ్యాధితో పోరాడుతూ ఉన్నారు. అతని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటం తో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ను సంప్రదించగా ఆర్గనైజేషన్ సభ్యులు బాధితునికి అండగా నిలిచారు. శుక్రవారం బాధితుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ తరపున రూ.5,000 ఆర్థిక సహాయం సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వెజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆదిశేషుకు దాతలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెరుగైన చికిత్స కోసం అవసరం అయ్యే ఆర్థిక నిధులను అందించాలని కోరారు. తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు కందుల శ్రీకాంత్, యాసం రాజా రమేష్, చామర్తి సుబ్బారావు, బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా వన్ స్టాప్ సెంటర్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 30 : మహిళలకు రక్షణంగా,ఆపన్న హస్తం గా వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని సఖీ రాష్ట్ర కార్యాలయ సిబ్బంది విజయ శ్రీ అన్నారు. ఎస్ యన్ కాలనిలోని వన్ స్టాప్ సెంటర్ ( సఖి ) ను పిడి శశికళ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలలు, భర్త వేధింపులు, కుటుంబ కలహాలు ఉన్న మహిళలలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వన్ స్టాప్ సెంటర్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.వన్ స్టాప్ సెంటర్ నిర్వహణ రాష్ట్రంలోనే మంచిగా నిర్వహిస్తున్నందుకు సిబ్బందికి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వివేక్, సూపర్డెంట్ లక్ష్మీదేవి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# విధులకు నియమితులైన వారంతా సమర్థతతో పని చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 31 : ఓట్ల లెక్కింపు విధులకు నియమితులైన వారంతా సమర్థతతో పని చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. కమ్యూనికేషన్ సెంటర్, మీడియా సెంటర్, కంపెలేషన్ సెంటర్ లోని సిబ్బందికి శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు, పొరపాట్లు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారి చెప్పారు. అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఆర్వోల సూచనలు పాటించాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆర్వోలు ధ్రువీకరించిన తదుపరి ఓట్ల లెక్కింపు వివరాలను మీడియాకు ప్రకటించాలని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు విధులలో ఉన్నవారంతా చాలా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది విధివిధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, డిఐపీఆరోఓ సహాయ సంచాలకురాలు కె.సుభాషిణి, ఎపిఎంఐపి పీడీ వెంకటరమణ, ఏ-సెక్షన్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 31 : అక్రమంగా పక్క రాష్ట్ర మందం విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లుగా సెబ్ సిఐ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏఏఏ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు స్టూవర్ట్ పురం గ్రామంలో నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్ కేసు నందు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివరాల్లోకి వెళితే స్టువార్టు పురం గ్రామానికి చెందిన ఉయ్యాల ఆనంద్ మరియు ఉయ్యాల అరుణ లు గోవా మద్యం బాటిళ్లు అమ్ముతుండగా వారి వద్ద నుండి షుమారు 45,000 రూపాయలు విలువ చేసే 420 సీసాలను మరియు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వీరి పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఈ దాడిలో సిబ్ ఎస్ఐ గీతిక, కానిస్టేబుల్ ఆర్.శిరీష లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మళ్లి గెలవాలి



రాయల్ జర్నలిజం ( కొరిశపాడు ) మే 31 : కొరిశపాడు మండలం కొరిశపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు గోలి రమణబాబు గురువారం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, అద్దంకి వైసిపి అభ్యర్థి హనిమిరెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని వంగులూరు మండలంలోనిముప్పవరం లోని సాయిబాబా గుడి వరకు కాలినడకన పాదయాత్ర చేపట్టారు. ఆయన వెంట మండలంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం రమణబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని అన్నారు. అద్దంకిలో హనిమిరెడ్డి గెలుపు తధ్యమని సాయిబాబా ఆశీస్సులు మెండుగా ఉంటాయని తెలిపారు.

## భానుడి భగభగతో విలవిలలాడుతున్న ప్రజలు

రాయల్ జర్నలిజం (కారంచేడు) మే 31 : కారంచేడు గ్రామంలో గత మూడు రోజులు నుండి తీవ్రమైన వడగాలులు ఎండవేడికి ప్రజలు విలవిలలాడుతున్నారు ఉదయం 9 గంటల నుండి కిరాణా షాపులు దగ్గర రోడ్ల పైన జనం ఎవరూ కనిపియ్యడం లేదు. రోడ్లు అన్నీ నిర్మానుషంగా మారాయి. బయట తిరిగే ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు వహించాలని వైద్యశాక సిబ్బంది సూచిస్తున్నారు.

## కారంచేడు తీవ్ర దుర్గంధం విరజిల్లుతున్న పంచాయతీ కులాయి నీరు



రాయల్ జర్నలిజం (కారంచేడు) మే 31 : కారంచేడు గ్రామపంచాయతీ సరఫరా చేసే కుళాయి నీరు మురికి వాసన వస్తున్నాయని తీవ్రదుర్గంధంతో ఇంటి అవసరాలకు కూడా ఉపయోగించుకోలేకపోతున్నామని స్థానిక ప్రజలు అంటున్నారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మంచినీటి చెరువులకు క్లోరినేషన్ చేయించడం లేదని అంటున్నారు. పదివేల జనాభా ఉన్న కారంచేడు గ్రామపంచాయతీ నీటి సమస్యతో ప్రజలు విలవిలలాడుతుంటే పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మొండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి కారంచేడు మంచినీటి చెరువులకు క్లోరినేషన్ చేయించాలని కోరుతున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కానింగ్ సెంటర్లు సీజ్



రాయల్ జర్నలిజం ( మదనపల్లె ) మే 31 : మదనపల్లెలో తొమ్మిది ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారి దేవశిరోమణి తనిఖీ చేశారు. తిరుమల, రేయిన్ బో ఆసుపత్రిపై చర్యలకు సిఫార్సు చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణంలోని కొన్ని ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించలేదన్నారు. మూతపడ్డ స్కానింగ్ కేంద్రంలో ఓ ప్రభుత్వ డాక్టర్ విధులు నిర్వహించడం గుర్తించిన్నట్లు తెలిపారు.

## కౌంటింగ్ రోజు అల్లర్లు చేస్తే కేసు కట్టి జైలుకు పంపిస్తా-ముదివేడు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) మే 31 : కౌంటింగ్ రోజు మండలంలో అల్లర్లు చేస్తే కేసుకట్టి జైలుకు పంపిస్తానని ముదివేడు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు.ఆయన శుక్రవారం అంగళ్ళు లో విలేకర్ల సమావేశ పరిచి ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజు 30పోలీసు యాక్ట్ అమలు ఉంటుందని అలాగే 144సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. కురబలకోట మండలం లో ఎక్కడా గుప్పులు గుంపులు గా ఉండరాదని మండలంలోని దుకాణాలు తెరవకోడదని బాణా సంచనాలు కాల్చారాదని,ర్యాలీలు చేయరాదని, తాగి అల్లర్లు చేయకూడదని ,ఎవ్వరైనా తాగి అల్లర్లు చేస్తే ప్రజలు మాకు తెలపాలని,అలా చేసిన వారిని జైలు కు పంపుతానని ,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ గజేంద్ర,హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు, మధు,జమీల్ రవీంద్ర నాయక్ ,సిబ్బంది. పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) మే 31 : మండల కేంద్రంలోని బజారు వీధిలో వెలిసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నందు శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పార్థసారధి బట్టర్, కులశేఖర్ బట్టర్ తెలియజేసారు.ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం,శ్రీరామతారక హెూమం,మహా పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థప్రసాదం వినియోగం సాయంత్రం సహస్రనామార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగం ప్రతి ఒక్కరూ స్వామిని దర్శించుకుని స్వామి కటాక్షం మీకు కలగాలన్నారు.

## ఎస్ఐ బి.జయరామ్‌కి ఆత్మీయ వీడ్కోలు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 31 : జిల్లా ఎస్పీ బి.క్రిష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఎస్ఐ బి.జయరామ్ కి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్.పి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎన్నో వందల వృత్తులు ఉన్నాయని, అన్నిటికన్నా ముందుండి ప్రజా సేవ చేయడంలో ప్రజలకు దగ్గరగా ఉండేది ఒక పోలీస్ ఉద్యోగం మాత్రమే, అమ్మా-నాన్నలు తాము నడిచే వరకు తమ ఒడిలో పెట్టుకొని పెంచి పోషించారు, పోలీస్ ఉద్యోగానికి వచ్చిన తరువాత పోలీస్ డిపార్టుమె%శీ%ట్ లో సుమారు 40 సంవత్సరాలు గౌరవప్రదంగా తన ఒడిలో పెట్టుకొని ఒక మంచి మార్గాన్ని, ఒక మంచి కుటుంబాన్ని ఇచ్చి పోషించింది. ఇలాంటి సందర్భంలో పదవి విరమణ పొందడం ప్రతి ఒక్కరికి కొంచెం బాధగానే ఉంటుంది. జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవీ విరమణ పొందడం కూడా ఉంటుంది. ఉద్యోగంలో మొదటి రోజు ఎలా సంతోషంగా బిజీగా ఉంటామో చివరిరోజు కూడా అంతే బిజీగా కొంచెం భాధగా ఉంటుంది. సెలవులు ఉన్నా తీసుకోలేని పరిస్థితి. డ్యూటీ విషయంలో బందాలకు, అనుబంధాలకు దూరమై, ఎన్నో భాధలు, బాధ్యతలు ఉన్నా అన్నిటిని మరిచి ఇప్పటి వరకు పోలీస్ ఉద్యోగాన్ని ప్రతి క్షణం ఒక ఛాలెంజ్ గా తీసుకొని, ఈ పోలీస్ వ్యవస్థకు సేవలు అందించిన మీకు పోలీస్ డిపార్టుమెంటు తప్పకుండా రుణపడి వుంటుంది. పదవి విరమణ పొందిన తరువాత అయినా బంధాలు, అనుభందాలకు దగ్గరై మీ కుటుంబ సభ్యులతో మిగిలిన జీవితాన్ని సుఖసంతోషాలతో గడుపుతారని ఆశిస్తున్నాను. పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ డిపార్టుమెంటు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఎస్ఐగా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్ తో పాటు ఎఎఓ కృష్ణుడు, డి సి ఆర్ బి సి.ఐ వరప్రసాద్, ఎలక్షన్ సెల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎంటిఓ ఆర్ఐ యం. పెద్దయ్య ,పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యక్రలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



రాయల్ జర్నలిజం ( జే పంగులూరు ) మే 31 : జే.పంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని సార్వత్రిక ఎన్నికలు జరిగిన నేపథ్యంలో జూన్ 4వ తేదీ నాడు అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది .కావున ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు జల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైనదని తెలిపారు. పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ఎస్సై కేకే తిరుపతిరావు తెలియజేశారు.

## ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో కె. ఫైరోజ్ అలీ ఖాన్ పదవీ విరమణ



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) మే 31 : మండలంలో ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి చక్రి నాయక్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి లో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా విద్యా సేవలో నిమగ్నమైన గొప్ప ఉపాధ్యాయుడు ఫైరోజ్ అలీ ఖాన్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 వెంకటసుబ్బయ్య ఉర్దూ ఉపాధ్యాయులు, ఆపస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం నరసింహులు, జిల్లా మీడియా ఇంచార్జ్ కె వెంకటేశ్వర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, పాల్గొని ఘనంగా సత్కరించారు.

## పదవీ విరమణ పొందిన ఎంపిడిఓ నారాయణ స్వామికి ఘన సన్మానం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) మే 31 : మండల కార్యాలయఅధికారి ఎంపిడిఓ నారాయణ స్వామి శుక్రవారం పదవీ విరమణ చేశారు.ఎంపిడిఓ సేవలు ప్రశంసనీయం అని సహచర ఉద్యోగులు రాజకీయ ప్రముఖులు పేర్కొన్నారు.ఎంపిడిఓ కార్యాలయంలో పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నేను ఉద్యోగ బాధ్యత స్వీకరించి 35ఏళ్ళు గా ప్రజలకు సేవలు అందించే అవకాశం లభించడం హర్షణీయం అని అన్నారు. నేను ఉద్యోగ బాధ్యత లు స్వీకరించింది అనంతపురం జిల్లాలో అనేక మండలాల్లో పని చేశానని.ఒక సంవత్సరం ముందు బదిలీపై వచ్చానని తన ఉద్యోగం వెుత్తం విధుల పట్ల అంకిత బావంతో పనిచేశానన్నారు.తనవృత్తి పరంగా అనేక సార్లు అవార్డు లు సన్మానాలు అందుకున్నానన్నారు.మండల నాయకులకు ప్రజలకు,నాతోటి సహచర ఉద్యోగులకు నాకు సహాయ సహకారాలకు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



రాయల్ జర్నలిజం (చింతకొమ్మదిన్నె ) మే 31 : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో నెలకొల్పిన 17 ప్రభుత్వ మరియు 58 అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను అడ్మిషన్ గాను నోటిఫికేషన్ విడుదల చేశారని ఊటుకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆచారి తెలియ జేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊటుకూరు వ్యవసా య విశ్వవిద్యాలయ పరిధిలో రెండు సంవత్సరాల వ్యవసాయ సీడ్ టెక్నాలజీ, ఆర్గానిక్ ఫార్మింగ్ మరియు వ్యవసాయ ఇంజనీరింగ్ కు సంబంధించిన డిప్లమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని, కావున వైయస్సార్ కడప జిల్లాలోని పదవ తరగతి పూర్తి చేసుకున్న లేదా ఇంటర్మీడియట్ పూర్తి చేయని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్లైన్లో నమోదు చేసుకోనందుకు జూన్ ఒకటో తేదీ నుంచి జూన్ 20 తేది చివరి రోజని,మిగతా వివరాలకు 9000523420 సంప్రదించాలని ఆయన కోరారు.

## మసీదు, దర్గాలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 31 : రాయచోటి పట్టణంలోని బంగ్లా సమీపంలో ఉన్న చున్నా మసీదులోజుమ్మా నమాజ్ ప్రార్థనలను, ఈద్గా సమీపంలో ఉన్న హజరత్ జమాలుల్లా బాషా దర్గాలో శుక్రవారం సందర్భంగా మైనారిటీ సోదరులతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలుతో జీవించాలని, మత సామరస్యం వెల్లివిరియాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మైనారిటీ జిల్లా అధ్యక్షుడుబేపారి మహమ్మద్ ఖాన్,వైఎస్ఆర్ సిపి మైనారిటీ నాయకులు జాకీర్,కొలిమి చాన్ బాష, రౌనక్, ఎస్ పి ఎస్ రిజ్వాన్,సాదక్ అలీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, రియాజ్, అన్నా సలీం,అల్తాఫ్,ఇర్షాద్, ఖలీమ్, అబుజర్,సాదిక్ అలీ, ఇందాద్, ఇంతియాజ్,అష్రఫ్,నవాజ్,ఫైరోజ్, ఖలీల్ ,ఇన్నాముల్లా, జమీవుల్లా, అజ్మతుల్లా ఖాన్,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం



రాయల్ జర్నలిజం ( బి కొత్తకోట ) మే 31 : బి కొత్తకోట లోని సామాజిక వైద్యశాలలో ఘనంగా అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న వైద్యులు మరియు సిబ్బంది. బి.కొత్తకోటఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, డాక్టర్ హసీనా పర్వీన్ మాట్లాడుతూ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి.మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే అని ప్రతి ఒక్కరూ పొగాకు దూరంగా ఉండాలని మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

### ఎం ఈ ఓ 2 లక్ష్మం వెంకటసుబ్బయ్య



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) మే 31 : మండలం లోని సిసిహెచ్ (వంట ఏజెన్సీ)లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం లో భాగంగా శుక్ర వారం అనగా 31.05.2024 మండల విద్యా శాఖ కార్యాలయం నందు శిక్షణా కార్యక్రమంనిర్వహించడం జరిగింది. అనంతరం వంటల పోటీలు నిర్వహించి ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రి నాయక్, వెంకటసుబ్బయ్య, ఎ.పి.యు.ఎస్ జిల్లా మీడియా ఇంచార్జ్ కె. వెంకటేశ్వర్లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# సర్కిళ్ల సుందరీకరణతో రాయచోటి పట్టణానికి పెరిగిన మరింత శోభ




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 31 : జిల్లా కేంద్రం రాయచోటిలో కూడళ్ల సుందరీకరణ పనులు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో ముగింపు దశకు చేరుకున్నాయి. రాయచోటి పట్టణ సుందరీకరణకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రూ 2 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఇందులో భాగంగా బంగ్లా, మాసాపేట- వేంపల్లె క్రాస్ రోడ్, చిత్తూరు రహదారి మార్గంలోని సర్కిల్, గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు సర్కిల్ లలో సుందరీ కరణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. దీంతో పట్టణ శోభ మరింత పెరిగింది. పచ్చదనం, విద్యుత్ కాంతులతో కూడళ్లు రూపుదిద్దుకోనున్నాయి. రూ 1.15 కోట్ల నిధులుతో ఎస్ ఎన్ కాలనీలో టవర్ క్లాక్ నిర్మాణ పనులను త్వరలో మొదలు పెట్టనున్నారు. అలాగే షాదీ ఖానా సమీపంలోని అబ్దుల్ కలాం విగ్రహం వద్ద సుందరీ కరణ పనులును త్వరితగతిన ప్రారంభించనున్నారు. పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ నుంచి ఎస్ ఆర్ సర్కిల్ వరకు, ఠాణా నుంచి చెన్నముక్కపల్లె రింగ్ రోడ్డు వరకు, మదనపల్లె రహదారి మార్గంలో శివాలయం నుంచి రింగ్ రోడ్డు వరకు సుందరంగా అభివృద్ధి చేయడం జరిగింది. ఠాణా నుంచి సుండుపల్లె రహదారి మార్గంలోని ఐసిడిఎస్ కార్యాలయం వరకు బటర్ ఫ్లై స్ట్రీట్ లైట్ల ను ఏర్పాటు చేశారు. త్వరలోనే స్ట్రీట్ లైట్లు వెలగనున్నాయి. కూడళ్లపనుల పురోగతిపై అధికారులతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా నాలుగేళ్ళలో గుణ్ణికుంట్ల రహదారి విస్తరణ, అందుకు తగ్గట్లుగా స్ట్రీట్ లైట్లు, ఠాణా నుంచి సుండుపల్లె రహదారి మార్గంలోని రింగ్ రోడ్డు వరకు నాలుగు వరుసల రహదారి , చెక్ పోస్ట్ నుంచి మదనపల్లె రహదారి మార్గంలోని రింగ్ రోడ్డు వరకు సుందరమైన రహదారి విస్తరణలతో పట్టణానికి మరింత నూతన శోభ వచ్చింది. మాసాపేట సర్కిల్ నుంచి రింగ్ రోడ్డు వరకు రహదారి విస్తరణ పనులను త్వరలో పూర్తి చేస్తామని, రాయచోటి రింగ్ రోడ్డును నాలుగు వరుసలు చేయడం పనులు కొలిక్కి వస్తున్నా యని, ఠాణా వద్ద నేషనల్ హైవే పెండింగ్ పనులు , బ్యాలెన్స్ డ్రైన్ పనులు త్వరలో పూర్తవుతాయని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.




# రిటైర్మెంట్ రోజు ఏబీని కరుణించిన జగన్ ?- ఆ పోస్టులో అపాయింట్ మెంట్

అమరావతి : ఏపీలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు రిటైర్మెంట్ రోజు భారీ ఊరట దక్కింది. ఇప్పటికే గత ఐదేళ్లుగా పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు ఎట్టకేలకు పోస్టింగ్ ఇచ్చింది. ఆయన్ను ప్రింటింగ్ అండ్ స్టేషనరీ విభాగం డీజీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. నిఘా పరికరాల కొనుగోళ్ల కేసులో సస్పెన్షన్ తర్వాత పోస్టింగ్ లభించని ఏబీకి .. తాజాగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రిటైర్మెంట్ రోజు పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలో గత టీడీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావును నిఘా పరికరాల కొనుగోళ్ల కేసులో వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు వరకూ వెళ్లి ఊరట పొందిన ఏబీకి మరోసారి సస్పెన్షన్ తో జగన్ షాకిచ్చారు. అనంతరం దీనిపై క్యాట్ ను ఆశ్రయించి ఊరట పొందిన ఏబీకి వెంటనే పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించింది. అదే సమయంలో క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టునూ ఆశ్రయించింది. హైకోర్టు క్యాట్ ఉత్తర్వులపై స్టేకు నిరాకరించడంతో ఏబీకి పోస్టింగ్ ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల ప్రకారం తనకు పోస్టింగ్ ఇవ్వాలని ఆయన నిన్న సీఎస్ జవహర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రభుత్వం ఏబీకి పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏబీని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డీజీగా నియమిస్తూ కొద్దిసేపటి క్రితం ఉత్తర్వులు వెలువడ్డాయి. పోస్టింగ్ లేకుండా రిటైర్ అయితే ఏబీకి తదుపరి సర్వీస్ ప్రయోజనాలు లేకుండా పోయే ప్రమాదం ఉండటంతో చివరి రోజూ ఏం జరుగుతుందో అన్న సస్పెన్స్ నెలకొంది. ఎట్టకేలకు ఏబీని జగన్ కరుణించినట్లు తెలుస్తోంది.

# కౌంటింగ్ వేళ జగన్ రిక్వెస్ట్ - రేవంత్ యాక్సెప్ట్..!

అమరావతి : రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు అవుతోంది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన పూర్తి కావాల్సి ఉంది. జూన్ రెండో తేదీతో ఉమ్మడి రాజధానిగా పదేళ్ల కాలం పూర్తవుతుంది. భవనాలను స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే అధికారులను ఆదేశించారు. తమకు కేటాయించిన భవనాలను మరికొంత కాలం కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కోరింది. దీని పైన సీఎం రేవంత్ నిర్ణయం తీసుకోన్నారు.

**విభజనకు పదేళ్లు :** హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాల విషయంలో త్వరలో స్పష్టత రానుంది. విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ నగరం పదేళ్ల పాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాష్ట్రంగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు పూర్తిగా అక్కడకు తరలిన తర్వాత హైదరాబాద్‌లో ఆ రాష్ట్ర అవసరాల కోసం కొన్ని భవనాలను కేటాయించారు. రాజ్‌భవన్ రోడ్‌లో ఉన్న లేక్‌వ్యూ అతిథిగృహం, లక్డీకాపుల్‌లో పోలీసు విభాగానికి చెందిన సీఐడీ భవనంతో పాటు ఆదర్శనగర్‌లోని హెర్మిటేజ్ కాంప్లెక్స్‌ను ఏపీ అవసరాల కోసం కేటాయించారు. ఇప్పటి వరకు ఆ భవనాలు పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి.

**ఏపీ భవనాల స్వాధీనం :** ఏపీ కార్యకలాపాల కోసం వాటిని వినియోగిస్తున్నారు. మంత్రులు, ఇతరులు, అధికారులు, ఇతరత్రా అవసరాల కోసం వాడుతున్నారు. జూన్ రెండో తేదీతో పదేళ్ల కాలం పూర్తవుతున్నందున ఉమ్మడి రాజధాని అన్న అంశం ఉండదు. దీంతో ఆ భవనాలన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే అధికారులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం ఆ భవనాలను కొన్నాళ్ల పాటు తమకే కొనసాగించాలని తెలంగాణను కోరింది. ఈ మేరకు ఏపీ నుంచి గతంలోనే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి వచ్చింది. దానిపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా కమిషన్ కార్యాలయాన్ని ఇటీవలే కర్నూలుకు తరలించారు.

**రేవంత్ దే తుది నిర్ణయం :** భవనాల స్వాధీనం సహా విభజన అంశాలపై మంత్రివర్గంలో చర్చించాలని సీఎమ్? రేవంత్ రెడ్డి తొలుత భావించారు. ఈసీ అభ్యంతరంతో నిర్ణయం వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. లేక్ వ్యూ అతిథి గృహం అవసరం చాలా ఉందని తెలంగాణ ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వ అతిథులు, కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు హైదరాబాద్ వస్తే ప్రస్తుతం సరైన వసతి లేదని, హోటళ్లలో వసతి కల్పించాల్సి వస్తోందని చెప్తున్నారు. దీంతో..ఏపీ ప్రభుత్వ రిక్వెస్ట్ పై రేవంత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి.

# నడిరోడ్డు మీద నమాజ్, సుమోటో కేసు పెట్టిన ఇన్ స్పెక్టర్ కు ఎలాంటి శిక్ష అంటే, బీజేపీ ఫైర్ !



న్యూఢిల్లీ : కర్ణాటకలో మంగళూరులో మరోసారి హిందూ, ముస్లీంల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఎదురు కావడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దక్షిణ కన్నడ జిల్లా మంగళూరులోని కంకనడిలో నడిరోడ్డుపై నమాజ్ చేసినందుకు సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసు ఇన్‌స్పెక్టర్ ను బలవంతంగా సెలవు ఇచ్చి పంపించేశారని వెలుగు చూడటం హాట్ టాపిక్ అయ్యింది. అలాగే కేసుకు సంబంధించిన బి రిపోర్ట్ తయారు చేసి కేసును రద్దు చేసినట్లు సమాచారం. ఈ మేరకు పోలీసు కమిషనర్ అనుపమ్ అగర్వాల్ ఉత్తర్వులు జారీ చేశారని కన్నడ మీడియా తెలిపింది. మే 24వ తేదీన మంగళూరులోని కంకనాడి వద్ద రోడ్డుపై కొందరు ముస్లీంలు సామూహికంగా నమాజ్ చేశారు. ఈ మేరకు కద్రి పోలీసులు సుమోటో కేసు నమోదు చెయ్యడం తీవ్ర చర్చకు దారితీసింది. ఐపీసీ సెక్షన్ 341, 283, 143, 149 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కర్ణాటకలోని కోస్తా ప్రాంతంలోని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు, ముస్లిం వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు ఈ కేసుతో కొందరి పరువు పోవడంతో పోలీసుల విచారణకు ఏసీపీ స్థాయి అధికారిని నియమించారు. రోడ్డుపైనే నమాజ్ చేసిన ఘటనపై స్పందించిన వీహెచ్‌పీ నేత శరణ్ పంప్‌వెల్‌పై మంగళూరు నగర్ సేన్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శుక్రవారం మళ్లీ రోడ్డుపై నమాజ్ చేస్తే మేము కూడా రోడ్ల మీదకు వచ్చి సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తామని శరణ్ పంప్‌వెల్ హెచ్చరించారు. ఇంకా మడికేరిలో మీడియాతో మాట్లాడిన కర్ణాటక విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కానీ రోడ్డు మీద నమాజ్ చెయ్యడం చట్టవిరుద్ధమని నేను అనుకోవడం లేదని మంత్రి మధు బంగారప్ప అన్నారు. నేను దీని గురించి పెద్దగా మాట్లాడను, అక్కడి పరిపాలనాధికారులు తగిన నిర్ణయం తీసుకుంటారని మంత్రి మధు బంగారప్ప చెప్పడంతో ప్రజలు షాక్ అయ్యారు. రాయచూరులో మాజీ మంత్రి సిటి రవి మీడియాతో మాట్లాడుతూ మంగళూరులో మసీదులు ఖాళీగా పడి ఉన్నాయని, అక్కడ నమాజ్ చేసుకోకుండా రోడ్డుపైకి వచ్చి నమాజ్ చేస్తారా అని రోడ్డు మీద నమాజ్ చేసిన ముస్లీంను మాజీ మంత్రి సీటీ రవి ప్రశ్నించారు. నమాజ్ చెయ్యడానికి వీళ్లు రోడ్డుపైకి రావడం లేదని, రోడ్డు మీద నమాజ్ చేస్తే వీళ్లు మనల్ని ఏం చేస్తారో చూద్దామని మమ్మల్ని పరీక్షిస్తున్నారని మాజీ మంత్రి సీటీ రవి ఆరోపించారు. రోడ్డుపై నమాజ్ చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, మతపరమైన అల్లర్లను రెచ్చగొట్టడానికి ప్రయత్నించిన వారి మీద చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి సీటీ రవి డిమాండ్ చేశారు. నేరాలు చేసిన వారిని నేరస్తుల మాదిరిగానే చూడాలని, వారు రోడ్డు మీద నమాజ్ చేసి అల్లర్లు జరగడానికి కారణం అవుతున్నారని మాజీ మంత్రి సీటీ రవి ఆరోపించారు.

# ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు



రాయల్ జర్నలిజం వీరబల్లి మే 30: మండలంలో మండుతున్న ఎండలో ఒకవైపు ఆకాశాన్ని అందిన కూరగాయల ధరలు.. ఎర్రగడ్డలు మినహామిగిలిన కూరగాయల ధరలు నుండి రగులుతున్నాయని వినియోగదారులు లబోదిబోమనే పరిస్థితి నెలకొంది. సామాన్యుడు మధ్యతరగతి కుటు ంబాలు ఏమి కూరగాయల కొనాలి. ఏమి తినాలని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. ఎప్పుడు లేని విధంగా కూరగాయల ధరలు పెరిగిపోవడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. పచ్చిమిరపకాయ ధరలు మండిపోతున్నాయి. మరి మిగిలిన కూరగాయలు కాస్తున్న ఊరట కలిగిస్తుందనుకుంటే మండుతున్న ఎండలకు మేమేమైనా తక్కువ అని కూరగాయల ధరలు కూడా మండుతున్నాయి. కూరగాయలు వ్యాపారులు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. దీని అన్నిటికీ కారణం దళారీ వ్యవస్థ వలన ధరలు పెరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రతి వ్యాపారంలోనూ దళారీ వ్యవస్థ ఉండడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ వేడుకలు



వాల్మీకిపురం, రాయల్ జర్నలిజం:వాల్మీకిపురం మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి లో ఘనంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ,సబ్ యూనిట్ అధికారి ముజీబ్, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చింతపర్తి మరియు గండబోయిన పల్లి ఆరోగ్య కేంద్రాల్లో ప్రజల కు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మనదేశంలో 3.5 శాతం మంది ప్రజలు సంవత్సారానికి పొగాకు ఉత్పత్తులు వాడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచ వవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 7 మిలియన్ మంది చనిపోవుచున్నారు. పొగాకు ఉత్పత్తుల వల్ల ఊపిరితిత్తుల కాన్సర్,స్వర పెటిక కాన్సర్, గొంతు కాన్సర్, నోటి కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు వల్ల చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. పొగ త్రాగే వాడికన్నా,వాడి పక్కన ఉన్న వారికి ఎక్కువ ప్రమాదం. ఎందుకంటే వారు ఆ పొగను పీల్చినపుడు వారికి ఇన్ఫెక్షన్లు వస్తాయి. ఈ2024 సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవ నినాదం " పొగాకు పరిశ్రమల జోక్యం నుండి పిల్లలను రక్షిద్దాం."ఇటీవల మనదేశంలో జరిగే మరణాలకు కారణం ఎక్కువగా గుండె,ఊపిరితిత్తుల, క్లోమ క్యాన్సర్లు మరియు రక్తపోటు,ఆరోగ్య, వైద్య శాఖ, విద్యా శాఖ, పోలీస్ శాఖ, ఎక్సైస్ శాఖ, రవాణా శాఖ,సమాచార, ప్రసార శాఖ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలు ను ప్రజలు లోకి తీసుకెళ్లాలి. పొగాకు నిషేధ చట్టాన్ని సంబందిత శాఖ వారు పకటిబంధీగా అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఏ. ఎన్.ఎమ్ లు హృదఈస్వరి, రాణి, ఎమ్.ఎల్.హెచ్.పి.మౌనిక, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి వేడుకలు



పీలేరు, రాయల్ జర్నలిజం:సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కృష్ణ 81వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీలేరు కృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు పసుపులేటి వెంకటరమణ(బుక్ స్టాల్ రమణ) మాట్లాడుతూ సాంకేతికంగా తెలుగు చిత్ర రంగాన్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లిన ఘనత సూపర్ స్టార్ కృష్ణ దేనని అన్నారు. పద్మాలయ స్టూడియోస్ నిర్మించి మోసగాళ్ళకు మోసగాడు, పాడిపంటలు, అల్లూరి సీతారామరాజు వంటి చిత్రాలతోపాటు పలు హిందీ సినిమాలను కూడా నిర్మించారు. దర్శకుడిగా సింహాసనం, కొడుకు దిద్దిన కాపురం, నాగాస్త్రం వంటి చిత్రాలను రూపొందించారు. దాదాపు 350 చిత్రాలలో నటించారు. హాలీవుడ్ స్థాయిలో మోసగాళ్ళకు మోసగాడు చిత్రాన్ని తన సొంత బ్యానర్ లో తీశారు. ఈ సినిమా తెలుగులోనే కాదు భారతదేశంలోనే తొలి యాక్షన్ కౌబాయ్ చిత్రంగా పేరు తెచ్చుకుంది. ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ వంటి భాషల్లో 1971లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల అయ్యింది. రిలీజైన ప్రతి భాషలోనూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. సింహాసనం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మొదటిసారిగా 70ఎం.ఎం ను పరిచయం చేశారని కొనియాడారు. సంఘ ఉపాధ్యక్షులు రామ్మూర్తి, కార్యదర్శి కె.సయీద్ సాహెబ్(పూలరంగడు) మాట్లాడుతూ తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్ళకు మోసగాడు), తొలి పూర్తి స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే.. అంతేకాదు కృష్ణ ఒకానొక సమయంలో రోజుకి మూడు షిఫ్ట్ ల చొప్పున పని చేస్తూ 1972 సంవత్సరంలో కృష్ణ ఒకే ఏడాది 18 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచంలో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదని అన్నారు. అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రోత్సలంతో కాంగ్రెస్ పార్టీలో చేరి1989 సంవత్సరంలో ఏలూరు ఎంపీగా కూడా గెలిచారని అన్నారు. కృష్ణ 2022 నవంబర్ 13వ తేదీ గుండెపోటుకు గురై 2022 నవంబర్ 15 తెల్లవారుజామున మరణించారని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నటించిన చిత్రాల ద్వారా మన అందరి హృదయాల్లో శాశ్వతంగా ఉన్నారని అన్నారు. అనంతరం ప్రయాణికులకు ఓఆర్ఎస్ పాకెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. పై కార్యక్రమంలో ఎస్.ఎం.డి షఫీ, పూల భాస్కర, విశ్రాంత ఉపాధ్యాయులు రామ్మూర్తి, షేక్ సాదిక్ బాషా, మయూరి నాథ్ శర్మ, కృష్ణ అభిమానులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# తమ ఉద్యోగులకు ఎస్బీఐ వార్నింగ్.. ఇతర బ్యాంకుల్లో ఆ ఖాతాలు ఓపెన్ చేయొద్దంటూ ఆదేశాలు..!

అమరావతి : ఇటీవల కాలంలో ఎక్కువ శాతం మంది స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ట్రేడింగ్ చేస్తూ తమ ఆదాయాన్ని పెట్టుబడిగా మారుస్తున్నారు. అందులో అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు కూడా ఉంటున్నారు. వారిలో బ్యాంకు ఉద్యోగులు కూడా ఉంటున్నారు. అయితే ఎవరూ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాలన్నా దానికి తప్పనిసరిగా డీమ్యాట్ అకౌంట్ కావాలి. ఆ అకౌంట్ ఉంటేనే ట్రేడింగ్ చేయడం వీలవుతుంది. ఏ బ్యాంకు ఖాతాతో అయినా డీ మ్యాట్ ఖాతా తెరిచే వీలుంటుంది. అయితే మన దేశంలోని అతి పెద్ద రుణదాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) తన ఉద్యోగులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. తమ ఎస్బీఐ గ్రూపులలోని సంస్థలతో మినహా ఏ ఇతర బయటి సంస్థలలో డీ మ్యాట్ అకౌంట్లను తీసుకోవద్దని చెప్పింది. కేవలం ఉద్యోగులే కాదు.. వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎవరైనా ట్రేడింగ్ అకౌంట్లను ఎస్బీఐ గ్రూపునకు బయట తీసుకోవడాన్ని నిషేధించినట్లు ప్రకటించింది. ఒకవేళ అలా తీసుకోవాలంటే ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటికే ఉన్న ఖాతాల నిర్వహణకు అనుమతి లేకపోతే ఆరు నెలల్లోగా వాటిని మూసివేయాలని బ్యాంకు ఉద్యోగులను ఆదేశించింది.

**కారణమిదేనా.. :** ఉద్యోగుల స్టాక్ మార్కెట్ కార్యకలాపాలను పర్యవేక్షించే లేదా ఆంక్షలు విధించే వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బ్యాంక్ పేర్కొంది. ఎస్‌బీఐ గ్రూప్ దాని అనుబంధ సంస్థ ఎస్‌బీఐ సెక్యూరిటీస్ ద్వారా ట్రేడింగ్, డీమ్యాట్ సేవలను అందజేస్తున్నందున ఉద్యోగులందరూ దీనికే కట్టుబడి ఉండేలా ఈ ప్రత్యేకమైన ఆదేశాలిచ్చింది. ఉద్యోగులు గ్రూప్ వెలుపల డీమ్యాట్ ఖాతాలను ఎక్కువగా ఎంచుకుంటున్న నేపథ్యంలో బ్యాంక్ ఓ సర్క్యులర్ రూపంలో ఆదేశాలను అధికారులు, సిబ్బందికి అందించింది.



**డీ మ్యాట్ ఖాతా అంటే..:** డీమ్యాట్ ఖాతాలు స్టాక్ పెట్టుబడికి కీలకమైన గేట్‌వేగా పనిచేస్తాయి. వ్యక్తులు వివిధ ఆర్థిక సాధనాలను యాక్సెస్ చేయడానికి, మార్కెట్ కదలికలపై పెట్టుబడి పెట్టడానికి అనుమతినిస్తాయి. బ్యాంక్ ఖాతా లాగానే, డీమ్యాట్ ఖాతా కూడా మీ సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో సురక్షితంగా ఉంచుతుంది. ఫిజికల్ షేర్ సర్టిఫికెట్‌ల అవసరాన్ని తొలగించడం ద్వారా సౌలభ్యం, రక్షణను అందిస్తుంది.

**డీమ్యాట్ ఖాతాను ఎలా తెరవాలి..:** డీమ్యాట్ ఖాతాను తెరవడం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. మొబైల్ పరికరాల ద్వారా మొత్తం ప్రక్రియను నిర్వహించే వీలు కల్పిస్తుంది. పెట్టుబడిదారులు ఒక రోజులోపు ట్రేడింగ్‌ను ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుంది. ప్రామాణిక డీమ్యాట్ ఖాతాలతో పాటుగా, రిటైల్ పెట్టుబడిదారుల కోసం బేసిక్ సర్వీసెస్ డీమ్యాట్ ఖాతాలు (బీఎస్డీఏ) అని పిలువబడే మరొక వర్గం ఉంది. ఈ ఖాతా రకం ప్రత్యేకంగా స్టాక్ మార్కెట్ కార్యకలాపాలలో తరచుగా పాల్గొనే చిన్నపెట్టుబడిదారుల కోసం రూపొందించారు.

# మార్కెట్ లో కొత్త మోసం.. ఇలాంటి ఫోన్లు, మెసేజ్లు వచ్చినప్పుడు ఇలా చేయండి..!

అమరావతి : మార్కెట్లో ఇప్పటివరకు చాలానే మోసాలు వెలుగు చూశాయి. ముఖ్యంగా ఒళ్లు వంచకుండా ఎవరో కష్టార్జితాన్ని దోచుకోవాలి అని చూసే వారి సంఖ్య ఎక్కువైపోయింది. అలాంటి వారి కృషి వల్లే ఇప్పుడు మార్కెట్లోకి కొత్తరకం మోసం వచ్చింది. ప్రస్తుతం అందరినీ ఈ ఘరానా మోసం లక్షలు నష్టపోయేలా చేస్తోంది. ఇది కేవలం ఫ్రాడ్ అని తెలియక ఎంతో మంది తాము కష్టపడి సంపాదించుకున్న కష్టార్జితాన్ని కోల్పోతున్నారు. అసలు ఆ మోసం ఏంటి? ఎందుకు ప్రజలు అంత తేలిగ్గా నమ్మేస్తున్నారు? అసలు ఆ మోసాన్ని ఎలా తిప్పి కొట్టాలి అనే ఇంట్రస్టింగ్ విషయాలు తెలుసుకుందాం. ఇప్పుడు చెప్పుకుంటున్న మోసం పేరు పార్సిల్ స్కామ్ లేదా కొరియర్ స్కామ్ అంటారు. అంటే మీ పేరిట ఒక పార్సిల్ వచ్చింది అంటారు. అయితే అందులో మాదకద్రవ్యాలు, నిషేదిత వస్తువులు ఉన్నాయి అంటూ కబుర్లు చెప్తారు. కాసేపు మిమ్మల్ని బెదిరిస్తారు. మీ మీద కేసు నమోదు చేస్తున్నాం అంటూ మాయ మాటాలు చెప్తారు. కాసేపు మిమ్మల్ని బెదిరించి.. డబ్బులకు బేరానికి వస్తారు. మీరు గనుక ఫలానా మొత్తం ఇచ్చేస్తే మీ మీద ఎలాంటి కేసు లేకుండా చూస్తాం అంటూ నమ్మబలుకుతారు. అందుకు వాళ్లు అడిగినంత కట్టాలి. లేదంటే మీ దగ్గర ఉన్నదంతా ఊడ్చేసి ఇవ్వాలి. రెండు సందర్భాల్లోనూ మీ ఖాతాను ఖాళీ చేయడమే వారి ధ్యేయం. ఎఈ స్కామ్ మొదట ఒక మిస్డ్ కాల్ తో స్టార్ట్ అవుతుంది. మీరు తిరిగి ఆ నంబర్ కు కాల్ చేస్తే ఏదో ఒక కొరియర్ ఆఫీస్ కి వెళ్లినట్లు ఒక వాయిస్ మెసేజ్ వస్తుంది. ఆ తర్వాత ఎవరో ఒక అధికారి మాట్లాడుతున్నాం అని చెప్తారు. అది పోలీసు అధికారులు, ఎన్సీఆర్బీ ఏజెంట్లు, కస్టమ్ అధికారుల పేర్లతో పరిచయం చేసుకుంటారు. మీ పేరిట ఒక పార్సిల్ వచ్చింది అంటారు. ఆ తర్వాత అందులో నిషేదిత మాదకద్రవ్యాలు ఉన్నట్లు మీకు చెప్తారు. ఆ తర్వాత బెదిరింపులకు దిగుతారు. మీ మీద కేసు నమోదు చేయబోతున్నాం అంటూ బెదిరిస్తారు. ఆ తర్వాత మీ ఆధార్ నంబర్, బ్యాంకు వివరాలు, పాన్ కార్డు డీటెయిల్స్ కలెక్ట్ చేస్తారు. ఆ వివరాల ద్వారా మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తారు. ఈ తరహా మోసాలపై అవగాహనతో ఉండాలని పోలీసులు, సైబర్ క్రైమ్ టీమ్ హెచ్చరిస్తోంది. ఈ మోసాలను అరి కట్టేందుకు కృషి చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులు, కేంద్ర టెలిఫోన్ అథారిటీ రంగం రంగంలోకి దిగింది. ఈ మోసాలను అరికట్టే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ మోసాలకు సంబంధించి ఇప్పటికే ఫేక్ ఐడీలను గుర్తించినట్లు చెప్పారు. దాదాపు 1500 వరకు ఫేక్ సోషల్ మీడియా ఐడీలను గుర్తించామన్నారు. ఈ తరహా ఫోన్లు, మెయిల్స్ వస్తే మాత్రం సంబధింత అధికారులు, పోలీసులు దృష్టికి తీసుకెళ్లండి.

# శత్రు దుర్భేద్యంగా నేవీ.. భారత నేవీ అమ్ములపొదిలో రాఫెల్ యుద్ధ విమానాలు

న్యూఢిల్లీ : శత్రు భీకర యుద్ధ విమానాలు రాఫెల్-ఎం భారత నేవీ అమ్ములపొదిలో చేరనున్నాయి. ఇందుకోసం ఫ్రాన్స్‌తో మన రక్షణశాఖ భారీ డీల్ చేసుకోనుంది. ఇప్పటికే ఎయిర్‌ఫోర్స్ వద్ద ఈ యుద్ధ విమానాలు ఉండగా, ఇప్పుడు నేవీకి సమకూర్చాలని భావిస్తోంది కేంద్ర ప్రభుత్వం రాఫెల్ యుద్ధ విమానాలతో మన నేవీ బలం పెరుగుతుందా? శత్రుదేశాలకు చెక్ చెప్పినట్లేనా? హిందూ మహాసముద్రంపై ఆధిపత్యం కోసం తెగ ఆరాటపడుతున్న చైనాకు చెక్ పెట్టేదిశగా, మన రక్షణశాఖ కీలక అడుగులు వేస్తోంది. విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ కోసం 26 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్‌తో జరుగుతున్న చర్చల్లో ముందడుగు పడింది. గత ఏడాది డిసెంబర్‌లో ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటనలో దీనిపై ప్రాథమికంగా చర్చలు జరగగా, ఈ నెల 30న భారత్ పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ ప్రతినిధుల బృందం. ఢిల్లీలో రక్షణశాఖ అధికారులతో భేటీ అయింది. ఈ కీలకభేటీలో సుమారు 50 వేల కోట్ల విలువైన 26 రాఫెల్ మెరైన్ యుద్ధవిమానాల కొనుగోలుకు ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించింది. స్వదేశీ విమాన వాహకనౌక విక్రాంత్‌పై మోహరించేందుకు వీలుగా రాఫెల్ జెట్లను కొనుగోలు చేసే ప్రతిపాదనకు ఇప్పటికే కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ సంస్థ శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను తయారు చేస్తోంది. ఈ సంస్థ నుంచి గతంలో 36 యుద్ధ విమానాలు కొనుగోలు చేసి వాయుసేనకు అందజేసింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడు నావికాదళానికి కూడా ఈ యుద్ధవిమానాలను సమకూర్చాలనే ఆలోచనతో 26 యుద్ధ విమానాల కొనుగోలుకు కొంతకాలంగా చర్చలు జరుపుతోంది. సముద్ర యుద్ధాలకు అనువుగా ఈ 26 విమానాలను తయారు చేయాలని డసాల్ట్ ఏవియేషన్‌ను కోరింది రక్షణ శాఖ. రాఫెల్ ఎం లేదా రాఫెల్ మెరైన్‌గా పిలిచే ఈ సింగిల్ సీటర్ జెట్ ఫైటర్ శత్రువులకు సింహస్వప్నంగా చెబుతున్నారు. ఏకకాలంలో గగనతల రక్షణతోపాటు, అణుదాడులను ఎదుర్కొనడం, శత్రు గగనతలాల్లోకి చొచ్చుకుని వెళ్లి దాడులు చేసి సురక్షితంగా తిరిగి రావడం, సమర్థంగా నిఘా వేయడం వంటి బహుళ ప్రయోజనాలు ఉన్నట్లు చెబుతున్నారు. గంటకు 13 వందల 89 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే సామర్థ్యంతోపాటు గగనతలంలో గరిష్ఠంగా 50 వేల అడుగుల ఎత్తు వరకు ఎగిరే సామర్థ్యం ఉన్నట్లు చెబుతున్నారు. లాంగ్ రేంజ్ మెటియోర్ మిస్సైళ్లు, ఎంఐసీఏ క్షిపణులు, హ్యామర్, స్కాల్ప్, ఏఎం 39, ఎక్సోసెట్ ఆయుధ వ్యవస్థతో పాటు లేజర్ గైడెడ్ బాంబులు, నిమిషానికి 2 వేల 500 రౌండ్లు పేల్చగల శతఘ్ని ఉంటాయి. లక్ష్యంపై కచ్చితత్వంతో దాడులు చేయడంలో రాఫెల్ విమానాలకు మరేవీ సాటి రావని రక్షణ నిపుణులు చెబుతున్నారు. శత్రువు కంటికి కనిపించనంత దూరంలో ఉన్నా.. దాడి చేసే మెటర్స్ క్షిపణులు రాఫెల్‌లో ఉన్నాయి. సరికొత్త టెక్నాలజీతో ప్రపంచంలో అత్యున్నతమైన యుద్ధ విమానాలుగా రాఫెల్‌కు గుర్తింపు ఉంది. శత్రుదేశాలైన పాకిస్థాన్, చైనాల దూకుడుకు కళ్లెం వేసేందుకు మన నేవీని బలోపేతం చేయాలని నిర్ణయించింది ప్రభుత్వం. ముఖ్యంగా హిందూ మహాసముద్రంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్న డ్రాగన్‌కు చెక్ పెట్టడమే లక్ష్యంగా మన రక్షణ శాఖ పావులు కదుపుతోంది.

# హైదరాబాద్ లో పాస్‌పోర్టు సేవలు బంద్.. స్పందించేవారే లేరు..




హైదరాబాద్ : హైదరాబాద్‌లోని పాస్‌పోర్టు కేంద్రాల్లో సేవలు నిలిచిపోయాయి. ఒక రోజు రెండు కాదు ఒకే సారి ఐదురోజులుగా ఇదే జరుగుతుంది. బేగంపేట, అమీర్‌పేట, టోలిచౌకిల్లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ను అధికారులు నిలిపివేశారు. వాస్తవానికి ఆన్‌లైన్‌లో ఈ కేంద్రాలకు స్లాట్‌లు ఉన్నట్లు కనిపించడంతో పెద్ద ఎత్తున నగరవాసులు. అయినా స్లాట్ లు బుకింగ్‌లు చేయడం లేదంటున్నారు. దీంతో నగరవాసులు పాస్ పోర్టుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి సేవలు నేపథ్యంలో పాస్‌పోర్టు దరఖాస్తులు పెరుగుతాయి. డిమాండ్ భారీగా ఉంటుంది. ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయ అధికారులు ఆయా మీసేవా కేంద్రాల్లో సేవలను నిలిపివేశారు. దీంతో నగరవాసులు ఇతర జిల్లాలకు పరుగులు తీస్తున్నారు. కాగా.. నగరవాసుల సంఖ్య పెరగడంతో పక్కనే ఉన్న మేడ్చల్, వికారాబాద్, నల్గొండ పాస్‌పోర్టు కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి. దీంతో.. పాస్‌పోర్టు కోసం ప్రయాణాల భారం మోపుతున్నారని నగర ప్రజలు వాపోతున్నారు. ఇక.. ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి ఫిర్యాదులు పంపుతున్నా స్పందించే వారు లేరని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు.

# విదేశాల నుంచి టన్నుల కొద్ది బంగారం వెనక్కి తీసుకురానున్న ఆర్బీఐ



అమరావతి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంగ్లాండ్ నుండి 100 టన్నుల బంగారాన్ని వెనక్కి తీసుకువచ్చింది. ఇప్పుడు ఈ బంగారాన్ని ఇంగ్లండ్‌లో కాకుండా భారతదేశంలో ఉంచారు. రాబోయే కొద్ది రోజుల్లో మరింత బంగారం భారతదేశానికి తిరిగి రాబోతోంది. ఇప్పుడు ఈ బంగారాన్ని ఆర్బీఐ వద్ద ఉంచారు. రిజర్వ్ బ్యాంక్ వద్ద ప్రస్తుతం 822 టన్నుల బంగారం ఉంది. ఇందులో 100.3 టన్నుల బంగారాన్ని భారత్‌లో ఉంచగా, 413.8 టన్నుల బంగారం ఇప్పటికీ విదేశాల్లోనే ఉంది. ఇది కాకుండా, నోట్ల జారీ కోసం భారతదేశంలో 308 టన్నుల బంగారాన్ని ఉంచారు. గత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయుల బంగారం నిల్వలు పెరుగుతుండడంతో రిజర్వ్ బ్యాంక్ దానిని తిరిగి దేశానికి తీసుకురావాలని నిర్ణయించింది. భవిష్యత్తులో రిజర్వ్ బ్యాంక్ విదేశాల నుంచి మరిన్ని బంగారాన్ని తీసుకొచ్చి దేశంలోనే ఉంచుతుంది. రిజర్వ్ బ్యాంక్ మళ్లీ 100 టన్నుల బంగారాన్ని దేశానికి తీసుకురాగలదు. సాంప్రదాయకంగా, ప్రపంచంలోని చాలా దేశాలు తమ బంగారాన్ని లండన్‌లో ఉంచుతాయి. మన దేశంలో ఇప్పటి వరకు బంగారాన్ని లండన్ లో ఉంచుకునేది. కానీ ఇప్పుడు దాని బంగారాన్ని పెద్ద మొత్తంలో దేశంలోనే ఉంచాలని నిర్ణయించుకుంది. రిజర్వ్ బ్యాంక్ విదేశాల నుంచి బంగారాన్ని తీసుకువస్తూనే, నిరంతరం కొత్త బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. రిజర్వ్ బ్యాంక్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 34.3 టన్నుల కొత్త బంగారాన్ని, 2023-24లో 27.7 టన్నుల కొత్త బంగారాన్ని కొనుగోలు చేసింది. భారతదేశం నిరంతరం బంగారం కొనుగోలు చేయడం దాని ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని.. దాని ఆర్థిక భద్రతా నిర్వహణను బలోపేతం చేస్తుందని చూపిస్తుంది. ప్రపంచంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్న అతి కొద్ది బ్యాంకుల్లో రిజర్వ్ బ్యాంక్ కూడా ఒకటి.

**బంగారం తిరిగి ఎలా తెస్తారు?**

ఈ భారతీయ బంగారాన్ని తిరిగి దేశానికి తీసుకురావడానికి రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి వచ్చింది. ఇందుకోసం రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం కస్టమ్ డ్యూటీని కూడా రద్దు చేసింది. అయితే ఈ బంగారాన్ని దేశంలోకి తీసుకొచ్చిన తర్వాత రిజర్వ్ బ్యాంక్ జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.

**1991లో బంగారం తాకట్టు**

ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ విదేశాల నుంచి బంగారాన్ని తీసుకొచ్చి దేశంలోనే ఉంచుతుండగా, దాదాపు 3 దశాబ్దాల క్రితం నాటి కాంగ్రెస్-థర్డ్ ఫ్రంట్ ప్రభుత్వాలు భారత్ బంగారాన్ని తాకట్టు పెట్టాయి. 1991లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ తన బంగారాన్ని విదేశాలకు పంపి తాకట్టు పెట్టాల్సి వచ్చింది. జూలై 1991లో కాంగ్రెస్ నరసింహారావు ప్రభుత్వం డాలర్లను సేకరించేందుకు విదేశీ బ్యాంకుల్లో బంగారాన్ని తనఖా పెట్టింది. జూలై 1991లో నరసింహారావు ప్రభుత్వం 46.91 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఆఫ్ జపాన్‌తో 400 మిలియన్ డాలర్లను సేకరించేందుకు తాకట్టు పెట్టింది. బంగారాన్ని తనఖా పెట్టడానికి ముందు భారతదేశం కూడా బంగారాన్ని విక్రయించింది.

# 1200 మందిని అరెస్టు చేశాం.. నరసరావుపేట జైలు సరిపోవడం లేదు: ఎస్పీ మలికా గార్గ్

వినుకొండ: పల్నాడు జిల్లాలో పోలింగ్ సందర్భంగా ఆ తర్వాత జరిగిన హింసకు సంబంధించి దాదాపు 1200 మందిని అరెస్టు చేశామని ఎస్పీ మలికా గార్గ్ తెలిపారు. వినుకొండలో పోలీసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. "పల్నాడు జిల్లా పేరు దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. చెడు ఘటనలతో పల్నాడు ప్రచారంలోకి రావడం బాధిస్తోంది. జిల్లాలో ఇంత ఫ్యాక్షనిజం ఉందా?అని అని నా స్నేహితులు అడుగుతున్నారు. ముఖ్యంగా నరసరావుపేట, మాచర్ల పేరు చెడుగా మార్మోగుతోంది. కర్రలు, రాడ్లు చేతుల్లో పట్టుకుని తిరగడం, దాడులు అవసరమా? పది రోజుల్లో జిల్లాలో 160 కేసులు నమోదయ్యాయి. దాదాపు 1200 మందిని అరెస్టు చేశాం. నరసరావుపేట జైలులో ఖాళీలేక రాజమహేంద్రవరం జైలుకు పంపుతున్నాం. ఎగ్జిట్ పోల్స్ వివరాలు వస్తే ఇళ్లలోనే కూర్చుని వినండి. కౌంటింగ్ పూర్తయ్యే వరకు రోడ్లపై ఎవరూ తిరగవద్దు.




జిల్లాలో 144 సెక్షన్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తాం. శాంతిభద్రతలపై రాజీపడే ప్రసక్తే లేదు. ఇప్పుడు నేను కూడా పల్నాడు జిల్లా వాసినే .. ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలన్నదే నా లక్ష్యం" అని ఎస్పీ స్పష్టం చేశారు.

# మండుతున్న సూరీడు.. సగానికి పడిపోయిన అయోధ్య రాములోరి భక్తులు



న్యూఢిల్లీ :రాములోరి నగరం అయోధ్యలో వేడి తీవ్రత ఎక్కువగా ఉంది. సూర్యభగవానుడు ఆకాశం నుండి నిప్పులు కురిపిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో రాంనగరికి వచ్చే భక్తులకు, సామాన్యులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం స్థానిక స్థాయిలో సామాజిక సేవా సంస్థల సహకారంతో ఈ పని చేస్తోంది. రామజన్మభూమి దర్శన్ మార్గ్‌లో భక్తుల సౌకర్యార్థం సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశారు. రామభక్తుల కోసం ప్రయాణీకుల సౌకర్యాల కేంద్రంలో 500 కుర్చీలతో విశ్రాంతి స్థలం నిర్మించారు. ఇందులో వేడి నుంచి ఉపశమనం పొందేందుకు భారీ ఫ్యాన్లు, కూలర్లతో పాటు రామభక్తులకు వైద్య సదుపాయాలు కూడా అందిస్తున్నారు. తద్వారా ఎవరైనా భక్తుడు లేదా సామాన్యుడు వేడి కారణంగా అంటువ్యాధుల బారిన పడినట్లయితే, అతనికి వెంటనే అక్కడికక్కడే చికిత్స అందించవచ్చు. రాంలాలా దర్శన మార్గంలో తాత్కాలిక స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. ఇది దాదాపు 800 మీటర్ల కంటే ఎక్కువగా ఉన్నాయి. రాంనగరికి వచ్చే భక్తుల కోసం మున్సిపల్ కార్పొరేషన్ వివిధ ప్రదేశాలలో చల్లని నీటిని కూడా అందిస్తోంది. దీంతో ఇప్పుడు జిల్లా మేజిస్ట్రేట్ ముందుకు వచ్చి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పెరుగుతున్న వేడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ద్రవపదార్థాలు, నీటిని ఎక్కువగా తాగాలని జిల్లా మేజిస్ట్రేట్ ప్రజలకు సూచిస్తున్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో నిల్చున్న భక్తులను కూడా ఖాళీ కడుపుతో దర్శనం, పూజలు చేయవద్దని అయోధ్య పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. 45 డిగ్రీలకు చేరుకోవడంతో జిల్లా యంత్రాంగం కూడా భక్తుల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. వివిధ ప్రదేశాలలో పానీయాలు, %ా=ా% అందిస్తున్నారు.

# నిప్పుతో చెలగాటమాడుతున్న పశ్చిమ దేశాలు!



అమరావతి : దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న తీరు అంతర్జాతీయ కోర్టు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాద దేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పది మంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకు పైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదే పదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేక శక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి. ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమ నేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతు ఇస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలశ్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా చంపివేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు. 2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తు దేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధ కుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనిక చర్య జరుపుతున్నది. రెండు సంవత్సరాలు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు.

# గాజాలో దాడులు ఆపితే.. ఒప్పందానికి రెడీ

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ సైన్యం హమాస్‌ను అంతం చేయటమే లక్ష్యంగా రఫాపై దాడులకు తెగబడుతోంది. గడిచిన 24 గంటల్లో ఇజ్రాయెల్ దాడుల్లో 53 మంది మృతి చెందగా మరో 357 మంది గాయపడ్డారని స్థానిక ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయల్ భీకర దాడుల నేపథ్యంలో హమాస్ కీలక నిర్ణయం తీసుకుంది. గాజా పౌరులపై దాడులు ఆపేస్తే.. ఇజ్రాయెల్‌తో తాము పూర్తి ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు హమాస్ మలిటెంట్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా తమ వద్ద ఉన్న ఇజ్రాయెల్ బంధీలను సైతం వెంటనే వదిలేస్తామని తెలిపారు." గాజాపై ఇజ్రాయెల్ ఇలానే దాడలు, మారణహోనం కొనసాగిస్తే.. హమాస్, పాలస్తీనా వర్గాలు ఎట్టిపరిస్థితుల్లో కాల్పుల విరమణకు అంగీకరించవు. అందుకే మేము మధ్యవర్తులకు తెలిపుతున్నాం. గాజా పౌరులపై దాడులు ఆపితే.. ఇజ్రాయెల్‌తో పూర్తి ఒప్పందం చేసుకోడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇజ్రాయెల్ బంధీలను వెంటనే వదిలేస్తాం" అని హమాస్ పేర్కొంది. అంతర్జాతీయ న్యాయ స్థానం.. గాజాలో దాడులు ఆపాలన్నా ఇజ్రాయెల్ దక్షిణ గాజాలోని రఫా నగరంపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో రఫా నగరంలో తల దాచుకుంటున్న అమాయక పాలస్తీనా పౌరులు మృతి చెందుతున్నారు.



ఈ నేపథ్యంలోనే హమాస్ వెనక్కి తగ్గి ఇజ్రాయెల్‌తో ఒప్పందానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఇక.. గతంలో కూడా కాల్పుల విరమణ హమాస్ ముందుకు ఇచ్చినా ఇజ్రాయెల్ తిరస్కరించిన విషయం తెలిసిందే. తమ దేశానికి ముప్పుగా ఉన్న హమాస్‌ను పూర్తిగా అంతం చేసేవరకు తమ దాడులు కొనసాగిస్తామని తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇక.. ఇప్పటివరకు ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 36,171 మంది పాలస్తీనా పౌరులు మృతి చెందారు.

# 5 high-value cash transactions may attract I-T notice

The misconception that cashless transactions are less traceable by the Income Tax Department has arisen due to the increasing prevalence of such transactions.Nevertheless, this belief is incorrect. This is because banks and other financial institutions must notify the Income Tax department of transactions surpassing a specified threshold. This encompasses card payments, UPI transactions, as well as cash deposits, and withdrawals beyond a designated limit.The department employs advanced data analytics tools to detect disparities between declared income and incurred expenses. It can cross-check information from diverse sources such as bank statements, property records, investment details, and travel records to construct a comprehensive financial profile of individuals. Apart, it also can collect information from external sources such as employers, travel agencies, and stock exchanges to validate income sources and pinpoint possible discrepancies.This degree of scrutiny proves valuable in suspected cases of tax evasion, enabling the department to initiate scrutiny assessments, issue notices, and conduct inquiries directly to accumulate evidence and recover taxes. Below is a compilation of common transactions that could trigger a tax notice, even when conducted in cash:

**Depositing large amounts in cash in savings accounts**

Depositing an amount exceeding ?10 lakh in a single or combined financial year attracts attention from the Income Tax Department (ITD) in India. Any cash deposit surpassing ?10 lakh in a financial year (April 01 to March 31) across all your savings accounts is duly reported to the ITD. The Central Board of Direct Taxes (CBDT) requires banks to report such transactions. Even if the deposit is divided among multiple accounts, any cumulative amount exceeding ?10 lakh will still be flagged.Surpassing the ?10 lakh limit doesn't inherently suggest tax evasion, but it does prompt scrutiny from the Department. Explaining the source of the deposited funds becomes necessary, particularly if it doesn't align with your declared income. If the explanation is considered unsatisfactory or if discrepancies arise in your tax returns, you could potentially face additional inquiries or penalties.The ITD's evaluation is also influenced by the intended use of the deposited funds. For instance, placing business income into a personal account could lead to concerns. Your comprehensive financial profile, encompassing income sources, expenses, investments, and other significant transactions, is taken into account by the ITD. Ensuring compliance is essential; maintaining accurate records and aligning your tax returns with your income and expenses is crucial to prevent unwarranted scrutiny.

**Fixed deposits made with cash**

Given the recent uptick in fixed deposit (FD) rates, these have become increasingly appealing choices for investors, especially for those in search of a steady and predictable income. The existing limit for reporting cash deposits to the ITD is ?10 lakh within a single financial year (April 01 to March 31), irrespective of the purpose, including fixed deposits. It is crucial to take note of multiple deposits across different bank accounts. Even if you divide the cash deposit into smaller amounts across various accounts, any combined sum surpassing ?10 lakhs will be brought to the attention of authorities.Surpassing the limit doesn't inherently indicate tax evasion, but it does attract the ITD's attention, necessitating an explanation for the source of the funds. This scrutiny applies to any fixed deposit exceeding ?10 lakhs.The ?10 lakh limit applies to the cumulative value of your FD holdings across all accounts and financial institutions, not solely to the individual deposit amount. Similar to cash deposits, surpassing this threshold may trigger inquiries regarding the source of funds, particularly if it doesn't align with your declared income.Purchases of shares, mutual funds, and bonds made in cashInvesting in bonds, shares, mutual funds, and debentures with cash transactions could result in an income tax notice if the investment surpasses a threshold of ?10 lakh. Digital transactions, on the other hand, leave behind an online trail for both investors and the ITD alike.Surpassing a particular threshold may prompt scrutiny from the ITD, but it does not automatically indicate the issuance of a tax notice or any wrongdoing. The ITD's emphasis lies in identifying inconsistencies between declared income and expenses rather than discouraging investment through specific thresholds.

**Repaying credit card bill in cash**

There is no explicit rule mandating automatic scrutiny for cash payments towards credit card bills, irrespective of the amount. However, if you make a cash payment for a monthly credit card bill exceeding ?1 lakh, the department automatically seeks information about the source of funds.Surpassing any high-value transaction threshold, which includes cash payments, could initiate general scrutiny by the ITD. This examination is designed to uncover possible disparities between your declared income and expenses and is not specifically focused on credit card bill payments.

**Cash payments related to properties**

In India, when acquiring a property valued at over ?30 lakhs, the ITD mandates the buyer to disclose the origin of the funds utilized for the purchase. This measure is implemented to counteract tax evasion and prevent money launder-




ing activities.The existing threshold for compulsory declaration of the source of funds is ?50 lakhs for property acquisitions in urban areas and ?20 lakhs for rural areas. Nevertheless, certain states may enforce more stringent thresholds, hence it is advisable to verify the specific regulations applicable in your region.You have the option to declare the source of funds by including it in the registration documents or by submitting Form 26QB to the ITD. Even if the property purchase value is below the threshold, the Department retains the authority to request the source of funds if there are suspicions of discrepancies in your income or other transactions. Neglecting to declare the source of funds may result in penalties, tax assessments, and potentially lead to investigations.To address an ITD notice concerning high-value cash transactions, it is essential to possess sufficient documentation substantiating your assertion about the source of funds. This documentation may include bank statements, investment records, or inheritance papers.If you are uncertain or have concerns regarding the declaration of the source of funds, it is advisable to seek advice from a qualified tax advisor for personalized guidance. Upholding transparency and adhering to tax regulations is essential for prudent financial management and mitigating potential legal complications.

# Indians Living In Absolute Poverty Below 5% Of Population, Says NITI Aayog CEO

NEW DELHI (**ROYAL JOURNALISM**): The population of poor Indians is now below 5 percent, said NITI Aayog CEO BVR Subrahmanyam, as the summary of a survey report on consumption and expenditure was released.According to the Household Consumption Expenditure Survey 2022-23, the monthly per capita consumer expenditure of the country's bottom 5 percent is Rs 1,441 in rural India and Rs 2,087 in urban India."Look, there was an old report of the Tendulkar committee on who can qualify to be poor. If we extrapolate it with the data of this survey, it shows that India has less than 5% poor remaining," Subrahmanyam told News18.The Tendulkar committee was formed in December 2005 by the Planning Commission, which has since been replaced by NITI Aayog. It submitted its report in December 2009, recommending that the rural poverty line should be recomputed to reflect money value in rural areas of the same basket of consumption that is associated with the existing urban poverty line. Hence, the all-India rural poverty headcount ratio for 2004-05 was placed at 41.8 percent, urban poverty headcount ratio at 25.7 percent and 37.2 percent at all-India level. These estimates were accepted by the Planning Commission.But, NITI Aayog's latest research findings show that the monthly spend of India's bottom 5 percent - also referred to as monthly per capita consumer expenditure - is Rs 1,441 in rural areas and Rs 2,087 in urban. "This data makes me certain about this," said the NITI Aayog CEO.He, however, added that this does not mean people in India are well off now. "It means those living in absolute destitution are now less than 5%," he said.This survey report comes ahead of the Lok Sabha elections in April-May, and within a month after the NITI Aayog said 24.82 crore people have come out of multidimensional poverty in the last nine years. The government's public policy body's discussion paper, 'Multidimensional poverty in India since 2005-06' has credited government schemes and initiatives for addressing all dimensions of poverty between 2013-14



and 2022-23.The paper states that initiatives like Poshan Abhiyan and Anaemia Mukt Bharat have increased access to healthcare facilities, leading to a decrease in deprivation.

**Rural India bypassing urban?**

Another key takeaway of the report is that rural India is catching up with urban. While urban incomes are up 2.5 times, rural incomes have increased 2.6 times .Rural consumption has also risen faster than urban, narrowing the gap between the two. The gap in 2011-12 was 84 percent, which has been reduced to 71 percent. Government sources said this is reflective of Narendra Modi-led central government's motto of 'Sabka saath sabka vikas'.Asked what drives this change in rural India, Subrahmanyam said: "This is primarily because of the assets of rural households and the major infra push. Earlier, governments used to focus on targets. This government is focusing on saturation of schemes. That has made a lot of difference."

**Where is India spending?**


In another major takeaway, NITI Aayog has found that India is spending far less on cereals and overall food, and more on non-food items. In fact, cereal consumption is less than 5 percent in rural India and less than 4 percent in urban areas.The report showed that people are spending more on aerated drinks and, in fact, rural areas spend less than 50 percent and urban Indians spend less than 40 percent on food - both are a first for India.Indians, however, are spending a lot on conveyance and durables. In simpler words, they are spending more on public transport services like the Metro, frigerators.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# 144 SECTION WILL BE STRICTLY IMPLEMENTED IN THE DISTRICT



Royal Journalism ( Bapatla ) May 31 : District SP Vakul Jindal said that section 144 will be strictly implemented in the district from the evening of June 3 shops, hotels and other business complexes will not be allowed to open in Chirala, Bapatla, Raypalle, Addaki until the counting process is over from the evening of June 3. On Friday, the SP held a video conference with the district police officers from the police headquarters and explained the security measures to be taken in the district in the wake of the election counting and the duties to be performed by the police officers and staff. Speaking to the police officers, the district SP said that the district police officers have performed their duties effectively in the wake of the elections. He said that although small clashes broke out here and there, they were successfully contained. The police officials were instructed to perform their duties effectively so that no untoward incident takes place in the district during the election counting. If anyone is likely to be involved in clashes, they should be identified and bound over. Counseling should be conducted for those who have been involved in clashes in the past and vigilance should be kept on them so that they do not commit any untoward incidents again. He ordered strict implementation of Section 144 from the evening of June 3 in the district and stricter implementation in Chirala, Bapatla, Addanki and Repalle. Shops, hotels and other business complexes are not allowed to open. Barricades, barricades and stoppers should be arranged at the houses and offices of the candidates of various political parties to prevent activists and other people from entering. From 1st to 5th June, hotels, lodges and resorts should be checked frequently and action should be taken against those who do not know the details of those staying in them, who are likely to commit clashes and who have committed crimes in the past. From June 1, shadow parties should be established in the district and they should follow the candidates of the political parties from time to time and inform the SHO of the concerned station immediately if there is a possibility that the candidates of the two parties will reach the same place at the same time and if there is a chance of encounter, the workers and people should go to the houses of the candidates and party offices and give information about it. He wants to inform the S.H.O. The station SHOs should immediately act vigilantly and take appropriate measures to prevent clashes. The DSPs should hold meetings with the election counting agents and make them aware of how they should behave on the day of counting and the action to be taken against them if they violate the law. Those who drink alcohol in public places are likely to get into fights, so appropriate measures should be taken to prevent those who drink alcohol in public places, special raids should be conducted and cases should be registered against those who drink alcohol in public places. Police officers should visit troubled areas and villages frequently. It is suggested that pickets should be established in those areas and patrolling should be carried out. Check posts should be set up on the roads in Chirala and Bapatla constituencies, every vehicle should be checked thoroughly at the check posts and if stones, iron rods, sticks, other objects and deadly weapons are found, the vehicle should be seized and information should be given to the higher authorities. Police personnel must keep baton and helmet close. The impounded vehicles should not be released till the end of the counting process, they should be handed over to the concerned persons only after the motor vehicle inspector checks and orders the release. District SP Garu congratulated the police officials for performing their duties effectively during the election and thus the elections were held in a peaceful atmosphere in the district except for sporadic incidents. Even during the counting of elections, the district police officers and staff should be very vigilant and perform their duties effectively to avoid any untoward incident in the district. Addressing the people, he warned that the people and activists should not go to the houses and offices of the candidates of the political parties, before the election counting, on the counting day and after the police orders, strict legal action will be taken against those who are involved in unwanted incidents and clashes. He said that surveillance is being set up with 5 drones in the district and special attention has been paid to the areas of Chirala, Bapatla, Addanki and Raypalle. He warned that if anyone commits clashes, drones will be flown in those areas and with the help of them, those involved in clashes will be identified, cases will be registered and arrested, and a rowdy sheet will also be opened. On the day of counting, candidates should accompany the agents only and reach the counting center. The SP advised not to bring others, if anyone comes, they will be sent away and they will not be allowed to stay anywhere in Bapatla town, so people should not leave their homes and come to the



counting center. Agents visiting the counting centers must bring the identity card, Form 18 issued by the concerned authorities. Without them, they will not be allowed into the counting centers. Mobile phones and electronic devices are not allowed in the counting centers. It is suggested to deposit them in the clock room itself. Agents will be checked within 100 meters and 200 meters of the counting center. Any agents have warned that candidates who engage in clashes at the counting center and who make provocative comments will be registered and a rowdy sheet will be drawn up. Once the agent has entered the counting center, he cannot be sent out until the counting process is over. He warned that strict legal action will be taken against anyone who commits unwanted incidents of clashes anywhere. Once the agent has entered the counting center, he cannot be sent out until the counting process is over. He warned that strict legal action will be taken against anyone who commits unwanted incidents of clashes anywhere. Candidates are required to keep the vehicles from the counting agents at the parking spots indicated by the police officers. The SP said that media friends with passes issued by the concerned authorities will be allowed and those without passes will not be allowed at the counting centers. Additional SP T P Vithaleshwar, Chirala DSP B. Prasad, Raipalle DSP T Muralikrishna District CI, Station SHO and other officials participated in this meeting.

# OFFICERS SHOULD WORK EFFICIENTLY ON COUNTING DUTIES

Royal journalism ( Bapatla ) May 31 : District Revenue Officer CH Satthibabu said that all those appointed for vote counting duties should work efficiently. A training program was held at the local collectorate on Friday for the staff of Communication Center, Media Center and Completion Center. The District Revenue Officer said that officials should monitor the process of vote counting to ensure that there are no glitches or mistakes. He advised the officers and staff to perform the assigned duties with responsibility. They want to wake up with discipline. They should follow the guidelines of the Election Commission and follow the instructions of the RVOs. He clarified that mobile phones and electronic items will not be allowed inside. He said that the details of the next vote counting confirmed by the RVOs should be announced to the media. All those involved in the counting of votes were ordered to be very alert. Officers and staff have been made fully aware of the procedures. Collectorate AO Lakshmi Kumari, Election Section Supervisors Seetharamaiah, DIPRO Assistant Director K. Subhashini, APMIP PD



Venkataramana, A-Section Supervisors and others participated in this program.

# Constituency wise EVMs will be secured as directed by the Election Commission

Royal Journalism ( Rayachoty ) May 31: District Collector and District Election Officer Abhishikt Kishore told the representatives of the political parties that after the counting, the EVMs will be kept in the warehouse after the counting. District Collector and District Election Officer Mr. Abhishikt Kishore visited and inspected EVM godown warehouse at Rayachoti market yard on Friday as part of monthly inspection. along with representatives of various political parties. They examined the constituency-wise partition inside the warehouse, the defective EVMs and VV



PATs in the warehouse. On this occasion, the District Collector and the District Election Officer explained to the political party representatives that after the counting, the EVMs will be stored separately in the warehouse according to the constituencies as per the latest guidelines issued by the Election Commission and strict security arrangements will be made. Later, the District Collector and the District Election Officer explained to the representatives of the political parties the steps being taken in various aspects. Evium District Nodal Officer, Dwama PD Maddileti, R&B Officer Sahadeva Reddy, representatives of various political parties and others participated in this programme.

## Ram Temple event for rich, no room for tribal President, poor: Rahul

Chandauli (UP): Congress leader Rahul Gandhi attacked Prime Minister Narendra Modi on Friday, saying a red carpet was rolled out for industrialists and billionaires at the Ram Temple consecration ceremony but the "tribal President" or the poor, unemployed youths and farmers were not seen at the event.Addressing an event in Chandauli after the Congress' 'Bharat Jodo Nyay Yatra' entered Uttar Pradesh from Bihar, Gandhi also took a dig at the media, claiming they do not talk about unemployment, inflation and farmers' issues.There are two prominent issues before the country -- unemployment and price rise. Another pressing issue is social justice, the former Congress chief said."Work is being done for billionaires in the country. Farmers' land is being snatched away, inflation is increasing and unemployment is rising. But have you ever seen these on TV?" he posed.Gandhi alleged that the media will talk about movie stars and will "lecture" on Pakistan but it will "not tell you about unemployment and inflation". Referring to the Ram temple consecration ceremony in Ayodhya last month in which Prime Minister Modi was the chief guest, the Congress leader said movie stars, industrialists, "all the billionaires of India" and a few BJP leaders were seen at the function.In an apparent reference to President Droupadi Murmu, he said, "Did you see the tribal President? There was no room for the President, the poor, the labourers or for the unemployed youth." Gandhi told the gathering that a red carpet

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# మూవీ రివ్యూ : గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

**కథ:**గోదావరి ప్రాంతంలోని కొవ్వూరులోని లంకలో అనాథగా పెరిగిన రత్నాకర్ అలియాస్ రత్న (విశ్వక్సేన్)కు పెద్ద పెద్ద కలలుంటాయి. తప్పులు.. మోసాలు చేసి అయినా పెద్ద స్థాయికి ఎదగాలనుకుంటాడు. ఈ క్రమంలోనే ఒక దొంగతనం చేసి సబ్బుల డీలర్ షిప్ సంపాదిస్తాడు. ఆ తర్వాత ఎమ్మెల్యే దొరస్వామిరాజు (గోపరాజు) రమణ దగ్గర చేరి ఆయనకు నమ్మిన బంటుగా మారతాడు. దొరస్వామిరాజు ప్రత్యర్థి అయిన నానాజీ (నాజర్) కూతురైన బుజ్జి (నేహాశెట్టి)తో ప్రేమలో పడ్డ రత్న.. నాటకీయ పరిణామాల మధ్య నానాజీ సాయంతోనే దొరస్వామిరాజు మీద ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తాడు. ఇలా ఎదురు లేకుండా సాగిపోయిన రత్నకు.. అధికారం చేపట్టాకే అసలు సమస్యలు మొదలవుతాయి. ఆ సమస్యలేంటి.. దీంతో తన జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది.. అతడి కథకు ముగింపు ఏంటి అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**హాలీవుడ్లో 'గాడ్ ఫాదర్' సినిమా ఒక ఎవర్ గ్రీన్ క్లాసిక్. వరల్డ్ సినిమాలో అత్యంత విజయవంతమైన ఫార్ములాగా దీన్ని చెప్పొచ్చు. సాధారణ స్థాయి నుంచి మొదలుపెట్టిన ఒక వ్యక్తి.. అసాధారణ స్థాయికి ఎదిగి ఒక పెద్ద సామ్రాజ్యాన్ని నిర్మించే క్రమాన్ని ఆధారంగా చేసుకుని వందల కథలు వచ్చాయి. ఇండియన్ సినిమాలో కూడా ఈ లైన్ మీద ఎన్నో సినిమాలు వచ్చాయి. కాకపోతే ఆయా కథల బ్యాక్ డ్రాప్ మారుతుంటాయి. తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన 'పుష్ప'లోనూ ఇలాంటి కథనే చూడొచ్చు. అక్కడ సుకుమార్ ఎర్రచందనం నేర సామ్రాజ్యాన్ని నేపథ్యంగా ఎంచుకున్నాడు. ఇప్పుడు కృష్ణచైతన్య గోదావరి ప్రాంతంలో ఎవరూ పెద్దగా టచ్ చేయని లంకల నేపథ్యాన్ని తీసుకుని 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే గ్యాంగ్ స్టర్ డ్రామాను ప్రేక్షకులకు అందించాడు. అతను ఎంచుకున్న ఆ బ్యాక్ డ్రాపే సినిమాలో మేజర్ హైలైట్. కథ తెలిసినట్లుగా సాగిపోతున్నా.. ఒక డిఫరెంట్ సెటప్ లో సాగే కథనం.. ఆసక్తికరంగా సాగే సన్నివేశాలు.. మంచి విజువల్స్.. ఇంటెన్స్ బ్యాగ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను రొటీన్ కు భిన్నమైన సినిమాలా నిలబెడతాయి.

ముందే అన్నట్లు 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఒక ఫార్ములాతో సాగిపోయే కథే. జీరోగా మొదలుపెట్టి.. పెద్ద స్థాయికి ఎదిగి.. అక్కడ్నుంచి పతనమై.. చివరికి తన జీవితానికి ఒక అర్థవంతమైన ముగింపునివ్వడానికి ప్రయత్నించే వ్యక్తి కథ ఇది. "గొప్ప వాడు కావాలంటే.. సిగ్గు వదిలేయాలి" అంటూ ఆరంభంలో హీరో చెప్పే డైలాగులోనే తన క్యారెక్టర్ ఏంటో అర్థమైపోతుంది. ఇలాంటి ఆలోచన ధోరణి ఉన్నవాడు.. పెద్ద వాడైపోవడానికి ఏం చేస్తాడు అనే క్రమంలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ప్రథమార్ధం నడుస్తుంది. లంక గ్రామాల నేపథ్యం ఎంచుకోవడం వల్ల కొత్త తరహా సన్నివేశాలు చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. తాను ఎదగడానికి మనుషుల్ని హీరో అడ్డంగా వాడుకునే తీరు వినోదాన్ని పంచుతుంది. తన ప్లాన్లు అన్నీ ఈజీగా వర్కవుట్ అయిపోవడం.. అతను చకచకా మెట్లు ఎక్కేయడం కొంచెం కన్వీనియెంట్ గా అనిపించినా.. సన్నివేశాలు ఎక్కడా బోరింగ్ గా మాత్రం అనిపించవు. హీరో ఎమ్మెల్యే పంచన చేరి.. ఆ ఎమ్మెల్యే మీదే పోటీ చేసి గెలిచే క్రమం ప్రేక్షకులకు మంచి కిక్కు ఇస్తుంది. మధ్యలో చిన్న రొమాంటిక్ ట్రాక్ యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇంటర్వెల్ బ్లాక్ లో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ మాస్ ప్రేక్షకులకు విందే. విశ్వక్ ఈ ఎపిసోడ్లో చెలరేగిపోయాడు. హీరో ఎలివేషన్ కూడా బాగా పండింది.

ఇంటర్వెల్ వరకు 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి హైలో నడుస్తుంది. ఐతే ఒక వ్యక్తి ఎదుగుతున్నపుడు వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులు ఉత్సాహం తెప్పించడం కామన్. అదే సమయంలో ఆ వ్యక్తి పతనం అవుతున్నపుడు కొంత నిరాశ ఆవహిస్తుంది. అందుకే ద్వితీయార్ధంలో కొంచెం డల్లుగా మారిన ఫీలింగ్ కలుగుతుంది. రైటర్ కమ్ డైరెక్టర్ కృష్ణచైతన్య కూడా ద్వితీయార్ధాన్ని ఇంకొంచెం మెరుగ్గా తీర్చిదిద్దుకోవాల్సింది. ఒక దశ వరకు రసవత్తరంగా అనిపించిన డ్రామా.. తర్వాత కొంచెం పలచనగా మారిన ఫీలింగ్ కలుగుతుంది. కానీ గ్రాఫ్ తగ్గుతున్న టైంలో కొన్ని సీన్లు కొంచెం ఉత్సాహాన్నిస్తాయి. గోదారిలో పడవ మీద జరిగే సెటిల్మెంట్ సీన్ అందులో ఒకటి. ఇలాంటి సీన్లు ద్వితీయార్ధంలో మరి కొన్ని పడి ఉంటే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మరింత హై ఇచ్చేది. సినిమాకు ఇచ్చిన ముగింపు ఓ మోస్తరుగా అనిపిస్తుంది. క్లైమాక్స్ ప్రేక్షకులు ఊహించుకున్నట్లు ఉండదు. దర్శకుడు పతాక సన్నివేశాలను కొంచెం సున్నితంగానే తీర్చిదిద్దాడు. ఐతే రత్న పాత్రకు ఇచ్చిన పేఆఫ్ మాత్రం బాగుంది. మొత్తంగా చూస్తే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మాస్ ప్రేక్షకులను మెప్పిస్తూనే.. రొటీన్ కమర్షియల్ సినిమాల మధ్య కొంచెం భిన్నమైన మూవీగా నిలుస్తుంది. కొన్ని లోపాలున్నా.. ద్వితీయార్ధంలో గ్రాఫ్ తగ్గినా.. ఓవరాల్ గా ఒక్కసారి చూసేందుకు లోటు లేని సినిమా ఇది.

**నటీనటులు:**విశ్వక్సేన్ కు లంకల రత్నాకర్ కెరీర్లో ఎప్పటికీ చెప్పుకునే పాత్ర అవుతుంది. తనకు ఇప్పటిదాకా ఉన్న ఇమేజ్ ను మించి ఒక పెద్ద గ్రాఫ్ ఉన్న పాత్ర చేశాడు 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో. కెరీర్లో ఎదుగుతున్న యువ నటుడికి ఇలాంటి పాత్ర దక్కడం అరుదే. ఇలాంటి పాత్రలను ఇమేజ్ ఉన్న స్టార్లు చేస్తేనే బాగుంటుందనిపిస్తుంది. కానీ విశ్వక్ తన పెర్ఫామెన్స్ తో బాగానే మేనేజ్ చేయగలిగాడు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో అన్ని రసాలనూ చక్కగా పండించాడు. ముఖ్యంగా తన పాత్రలో వేరే కోణాలను చూపించే సన్నివేశాల్లో అతను చెలరేగిపోయాడు. కొన్ని సీన్లలో విశ్వక్ పెర్ఫామెన్స్ మాస్ ప్రేక్షకులతో ఈలలు వేయిస్తుంది. హీరోయిన్ నేహా శెట్టికి కూడా పెర్ఫామెన్స్ స్కోప్ ఉన్న పాత్ర దక్కింది. ఒక పాటలో గ్లామర్ షో చేసిన నేహా.. సంప్రదాయ పల్లెటూరి అమ్మాయి పాత్రలో చక్కగా ఒదిగిపోయింది. కొన్ని సీన్లలో చక్కగా నటించి మెప్పించింది. అంజలి నటిగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. వేశ్య పాత్రను అందరూ కన్విన్సింగ్ గా పోషించలేరు. కానీ అంజలి పాత్రకు తగ్గట్లుగా నటించి తన ప్రొఫెషనలిజాన్ని చాటింది. చిన్న చిన్న సహాయ పాత్రలు పోషించే గోపరాజు రమణకు 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో కీలకమైన పాత్ర దక్కింది. ఆ అవకాశాన్ని ఆయన బాగా ఉపయోగించుకున్నారు. విలన్ కాని విలన్ పాత్రలో ఆయన అదరగొట్టారు. నాజర్ తక్కువ సన్నివేశాల్లోనే తన అనుభవాన్ని చూపించారు. తమిళ నటుడు వినోద్ కిషన్ తక్కువ నిడివి ఉన్న పాత్రలో ఓకే అనిపించాడు. హీరో పక్కన సహాయ పాత్రలో హైపర్ ఆదితో పాటు మరో నటుడు ఆకట్టుకున్నారు. లంకల్లో ఉండే రౌడీల పాత్రల్లో నటించిన ఆర్టిస్టులందరూ బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:**సాంకేతికంగా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో ఉన్నత ప్రమాణాలు కనిపిస్తాయి. యువన్ శంకర్ రాజా బ్యాగ్రౌండ్ స్కోర్ తో అదరగొట్టేశాడు. సినిమా ఆద్యంతం బీజీఎం మంచి ఇంటెన్సిటీతో సాగుతుంది. పాటలు మరీ గొప్పగా లేకపోయినా తీసిపడేసేలా లేవు. సినిమాలో అలా అలా సాగిపోతాయి. అనిత్ ఛాయాగ్రహణం సినిమాలో మరో హైలైట్. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు బాగున్నాయి. సితార సంస్థ విశ్వక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టింది. సినిమాలో మంచి క్వాలిటీ కనిపిస్తుంది. రైటర్ కమ్ డైరెక్టర్ కృష్ణచైతన్య.. తన కలం పదును చూపించాడు. తన తొలి చిత్రం 'రౌడీ ఫెలో'లో మాదిరే ఇందులోనూ మంచి డైలాగులు రాశాడు. "గొప్పోడవ్వాలంటే సిగ్గు వదిలేయాలి".. "వాడితో దెబ్బలాడేంత చనువుంది కానీ.. మార్చేంత లేదు"

# అందాల త్రిష-నయన్ మధ్య బిగ్ ఫైట్!




లేడీ సూపర్ స్టార్ నయనతారకు పోటీగా అందాల త్రిష తయారైందా? నయన్ కి వస్తోన్న అవకాశాల్ని త్రిష తన్నుకుపోయేలా ముందుకు కదులుతుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇద్దరి కెరీర్ దాదాపు ఒకేసారి ప్రారంభమైంది. నయన్ కంటే త్రిష ఓ రెండేళ్లు సీనియర్. దీంతో కొన్నాళ్ల పాటు త్రిష కెరీర్ తిరిగి లేకుండా సాగిపోయింది. ఈ క్రమంలో నయన్ కెరీర్ కాస్త స్లోగా సాగినా పుంజుకున్న తర్వాత మాత్రం త్రిషని సైతం పక్కకు నెట్టేసి అవకాశాలు అందుకుంది.రెండేళ్ల క్రితం వరకూ నయన్ దూకుడే కనిపించింది. అయితే పొన్నియన్ సెల్వన్ తర్వాత త్రిష మళ్లీ స్పీడప్ అయింది. అప్పటి నుంచి కొత్త అవకాశాలు జోరందుకున్నాయి. సీనియర్ హీరోలందరికీ త్రిష ఆప్షన్ గా మారింది. తమిళ్ తో పాటు తెలుగు అవకాశాలు అందుకుంటుంది. కానీ నయన్ మాత్రం పరిమితంగానే సినిమాలు చేస్తోంది. నయన్ ఇలా కావాలనే సినిమాలు చేస్తుందని..వచ్చిన అవకాశాలు తాను రిజెక్ట్ చేయడం ఓ కారణంగా వినిపిస్తుంది.ఈ నేపథ్యంలో తాజాగా త్రిష- నయన్ మధ్య ఓ ప్రాజెక్ట్ విషయంలో ఇంటర్నల్ గా కోల్డ్ వార్ మొదలైందని కోలీవుడ్ లో మీడియాలో ప్రచారం తారెత్తిపోతుంది. నయనతారకు రావాల్సిన ఛాన్స్ ని త్రిష తన్నుకుపోతుందని ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళ్తే. ఎస్ జె శరవణన్-ఆర్ జే బాలాజీ సంయుక్తంగా నయనతార ప్రధాన పాత్రలో మూకుత్తి అమ్మన్ అనే సినిమా తెరకెక్కించారు. నాలుగేళ్ల క్రితం రిలీజ్ అయిన సినిమా మంచి విజయం సాధించింది.ఇప్పుడీ సినిమాకి సీక్వెల్ ని తెరపైకి తెస్తున్నారు. సినిమా బాధ్యతలు పూర్తిగా బాలాజీ తీసుకున్నాడు. అయితే ఇందులో నయన్ పాత్రలో త్రిషని తీసుకోవాలని శరవణన్ రిఫర్ చేస్తే....నయన్ మాత్రం తనకే ఆ ఛాన్స్ కావాలని బాలాజీ ముందుకు ప్రపోజల్ తీసుకెళ్లింది. ఛాన్స్ కోసం నయనతార డైరెక్ట్ గా ఎంటర్ అవ్వడంతో త్రిష బాలాజీకి టచ్ లోకి వెళ్లిందిట. అప్పటివరకూ శరవణన్ తో నే సంప్రదింపులు జరిపిన అమ్మడు నేరుగా డైరెక్టర్ కి టచ్ లోకి వెళ్లడంతో ఇండస్ట్రీలో త్రిష-నయన్ మధ్య కోల్డ్ మొదలైనట్లుగా కోలీవుడ్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది.

# ఓజీకి సమస్యేంటి?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 2019 ఎన్నికల తర్వాత రెండేళ్లు విరామం తీసుకుని.. ఆ తర్వాత రీఎంట్రీ ఇచ్చాక ఆయన అభిమానులను అత్యంత ఎగ్జైట్ చేసిన సినిమా ఏది అంటే.. 'ఓజీ' అనే చెప్పాలి. వరుసగా మూడు రీమేక్ సినిమాలు చేసిన పవన్.. స్ట్రెయిట్ మూవీ చేయడం, పైగా సుజీత్ లాంటి స్టైలిష్ యంగ్ డైరెక్టర్ దీన్ని డైరెక్ట్ చేయడంతో పవన్ అభిమానుల్లోనే కాక సామాన్య ప్రేక్షకుల్లోనూ క్యూరియాసిటీ ఏర్పడింది.అప్పటికే ఉన్న హైప్.. ఈ చిత్ర టీజర్ రిలీజయ్యే వేరే లెవెల్‌కు వెళ్లింది. చేతిలో ఉన్న మిగతా చిత్రాలను పక్కన పెట్టి మరీ పవన్ ఈ సినిమాను చకచకా పూర్తి చేశాడు. పవన్ ఇంకొన్ని రోజులు టైమిస్తే గత ఏడాదే ఈ చిత్రం ప్రేక్షకులను పలకరించేది కూడా. కానీ పవన్‌కు వీలు పడక సినిమా వాయిదా పడింది. ఈ ఏడాది సెప్టెంబరు 27కు కొత్త డేట్ ఇచ్చారు.కానీ ఆ తేదీకి కూడా 'ఓజీ' రాదనే సందేహాలు ఇప్పుడు బలంగా కలుగుతున్నాయి. తాజాగా దుల్కర్ సల్మాన్ సినిమా 'లక్కీ భాస్కర్'ను సెప్టెంబరు 27న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చిత్ర నిర్మాత నాగవంశీ.. పవన్‌కు సన్నిహితుడే. పవన్ ఆప్త మిత్రుడైన త్రివిక్రమ్‌కు సితార మాతృ సంస్థ లాంటిది. కాబట్టి పవన్ సినిమా ఉండగా పోటీగా 'లక్కీ భాస్కర్'ను దించే అవకాశం లేదు. 'ఓజీ' ఆ రోజు రాదన్న సమాచారంతోనే నాగవంశీ 'లక్కీ భాస్కర్' కోసం ఆ డేట్‌ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఐతే ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. పవన్ ఎలాగూ ఫ్రీ అవుతాడు.మరి 'ఓజీ'ని త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఇబ్బందేంటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐతే ఈ సినిమాకు డిజిటల్ డీల్ పూర్తి కాలేదని.. ప్రధాన ఓటీటీలు బడ్జెట్ పరిమితుల వల్ల ఈ ఏడాదికి కౌంటర్ క్లోజ్ చేసేశాయని.. వచ్చే ఏడాదికే స్లాట్స్ ఉన్నాయని.. భారీగా రేటు పలికే డిజిటల్ హక్కుల విషయంలో ఏదీ తేలకుండా సినిమాను రిలీజ్ చేసే సాహసం నిర్మాత చేయడని.. అందుకే సినిమాను వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది.

# కెరీర్ 100వ చిత్రం.. ఈ ఫలితం ఊహించలేదే!



జేడి చక్రవర్తి 'సత్య', అల్లు అర్జున్ 'హ్యాపీ' చిత్రాల్లో మనోజ్ భాజ్ పాయ్ నటించిన పాత్రలను తెలుగు ప్రేక్షకులు అంత తేలిగ్గా మర్చిపోలేరు. పలువురు అగ్ర హీరోల సినిమాల్లో మనోజ్ కీలక పాత్రలు పోషించారు. ఫ్యామిలీమ్యాన్ సిరీస్‌తో అతడు ల్యాండ్ మార్క్ హీరో అయ్యాడు. ఇటీవల అతడు సోలో లీడ్‌గా నటిస్తూ ఆకట్టుకుంటున్నాడు. సీనియర్ నటుడు మనోజ్ అవార్డ్ స్థాయి ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. అయితే అతడు నటించిన భయ్యాజీ బాక్సాఫీస్ రిపోర్ట్ తీవ్రంగా నిరాశపరిచింది.మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో అపూర్వ్ సింగ్ కర్కి దర్శకత్వం వహించిన రివెంజ్ డ్రామా 'భయ్యా జీ' ఈ శుక్రవారం విడుదలై మిశ్రమ సమీక్షలను పొందింది. 'ఫ్యామిలీమ్యాన్' స్టార్ గా అందరి హృదయాల్లో నిలిచిన మనోజ్ కెరీర్‌లో 100వ చిత్రం కావడంతో దీనిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కానీ భయ్యాజీ దురదృష్టవశాత్తు బాక్సాఫీస్ వద్ద నెమ్మదిగా ప్రారంభమైంది. ఇప్పటికి ఈ చిత్రం దాదాపుగా థియేటర్లలో మొదటి వారాన్ని పూర్తి చేసుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సక్సెస్సా ఫ్లాపా? అనేది నిర్ణయించాల్సిన సమయం ఆసన్నమైంది.భయ్యా జీ బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ వివరాల్లోకి వెళితే.. సాన్‌సిల్క్ ప్రకారం 'భయ్యా జీ' తొలి వారం ఓ మోస్తరు వసూళ్లను మాత్రమే సాధించింది. ప్రారంభ రోజు (శుక్రవారం) రూ. 1.35 కోట్లు నిరాశాజనకమైన ప్రారంభం తర్వాత, సినిమా వారాంతంలో బాక్సాఫీస్ వద్ద స్వల్ప వృద్ధిని సాధించింది. శనివారం రూ. 1.75 కోట్లు.. ఆదివారం రూ. 1.90 కోట్లు సంపాదించింది. నిరాశాజనకమైన వారాంతం తర్వాత, ఈ చిత్రం సోమవారం భారీ డ్రాప్స్ ను చవిచూసింది, కేవలం రూ. 0.90 కోట్లు (90 లక్షలు) మాత్రమే సంపాదించింది. ఈ చిత్రం మంగళవారం మరింత పడిపోయి రూ. 0.85 కోట్లు (85 లక్షలు) .. బుధవారం రూ. 0.77 కోట్లు (77 లక్షలు) సంపాదించింది. యాక్షన్ క్రైమ్ డ్రామా ఇప్పుడు దేశీయ మొత్తం కలెక్షన్లు రూ. 7.49 కోట్లకు చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారుగా. 8.22 కోట్లు మాత్రమే ఆర్జించింది.

**'భయ్యా జీ' హిట్ లేదా ఫ్లాప్?**

మనోజ్ బాజ్‌పేయి నటించిన బాలీవుడ్ యాక్షన్ క్రైమ్ డ్రామా 'భయ్యా జీ' బాక్సాఫీస్ వద్ద పేలవమైన ఓపెనింగ్ సాధించింది. ఇది వారాంతంలో కనిష్ట వృద్ధిని చవిచూసింది. వారం రోజులలో మరింతగా క్షీణించింది. మొదటి వారం తర్వాత కూడా ఈ చిత్రం రూ.10 కోట్ల మార్కును అధిగమించలేకపోయింది. బాక్సాఫీస్ వసూళ్లలో స్థిరమైన తగ్గుదల కనిపిస్తోంది. 20 కోట్ల రేంజులో బడ్జెట్ ని వెచ్చించగా.. భయ్యా జీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదు. బాక్సాఫీస్ పనితీరు ఆధారంగా ఇది స్పష్టమైన బాక్సాఫీస్ వైఫల్యంగా నిలిచిందని ట్రేడ్ విశ్లేషిస్తోంది.

**పాత కథనే కొత్తగా తిప్పి తీసాడు!**

అయితే ఈ సినిమా కథ ఇప్పుడే కొత్త కాదు. తమ్ముడిని యాక్సిడెంట్ కి గురి చేసి చంపేసిన విలన్ ని అంతమొందించేందుకు ఒక అన్నయ్య చేసే పోరాటం ఎలాంటిది? అన్నది దిగ్దర్శకులు ఎందరో తెరపై అద్భుతంగా చూపించేసారు. ఇప్పుడు నగరంలో చదువుకుంటున్న తన తమ్ముడిని చంపేసిన విలన్ భరతం పట్టేవాడిగా మనోజ్ నటించాడు. ప్రతీకార డ్రామాలో భయ్యాజీ లో షేడ్స్ ఏమిటన్నది తెరపై చూపించారు. ప్రథమార్థం ఆకట్టుకున్నా ద్వితీయార్థం పూర్తిగా ఫెయిలైందని విమర్శలొచ్చాయి. దర్శకుడు అపూర్వ్ సింగ్ వైపే అన్నివేళ్లు చూపిస్తున్నాయి.

# ఈసారి వరల్డ్ కప్‌లో భారత్ రిస్క్ చేస్తోంది: ఆసీస్ మాజీ కెప్టెన్



టీ20 ప్రపంచకప్ సంగ్రామం కోసం భారత జట్టు సిద్ధమవుతోంది. జూన్ 5న తొలి మ్యాచ్ ఆడనుంది. 15 మందితో కూడిన స్క్వాడ్‌లో నలుగురు స్పిన్నర్లను ఎంపిక చేసుకుంది.ఇందులో ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు కాగా.. మరో ఇద్దరు స్పెషలిస్టులు. అయితే, ఇలా తీసుకోవడం రిస్క్ చేసినట్లేనని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ భావించాడు. రెండోసారి విజేతగా నిలుద్దామనే ఆసీస్ ఆశలకు టీమ్‌ఇండియా నుంచి ముప్పు తప్పదని హెచ్చరించాడు."భారత్ తన జట్టును ప్రకటించడంతోనే రిస్క్‌కు సిద్ధమైంది. స్పిన్‌నే ఎక్కువగా నమ్ముకుంది. ఆసీస్‌కు భిన్నంగా ఆటగాళ్లను ఎంపిక చేసుకుంది. కరీబియన్ పరిస్థితుల్లో స్పిన్‌ను ఎదుర్కోవడంపైనే భారత జట్టు విజయాలు ఆధారపడి ఉంటాయి. వరల్డ్ కప్‌ను నెగ్గాలనే జట్లకు టీమ్‌ఇండియానే పెద్ద ముప్పు. ఈసారి ఎవరు ఫేవరెట్ అని చెప్పేందుకు కాస్త కష్టంగానే ఉంది. టీమ్‌ఇండియా అందులో ఒకటని చెప్పగలను. ఇప్పటి వరకు ఆ జట్టు పొట్టి ఫార్మాట్‌లో చాలా క్రికెట్ ఆడింది. మిగతా టీమ్‌లతో పోలిస్తే వారి సన్నద్ధత బాగుంది. విండీస్, భారత్ మధ్య పరిస్థితులు భిన్నంగా ఉండొచ్చేమో కానీ.. కొన్ని పోలికలూ ఉన్నాయి. అవి తప్పకుండా భారత క్రికెటర్లకు ఉపయోగకరంగా మారతాయి" అని క్లార్క్ తెలిపాడు.

**'యావరేజ్' వసతులపై ఐసీసీ స్పందన..**

భారత క్రికెట్ జట్టు ఇప్పటికే న్యూయార్క్ వేదికగా టీ20 ప్రపంచ కప్ సన్నాహాలను ప్రారంభించింది. ఇక్కడ సరైన సదుపాయాలు కల్పించలేదని వార్తలు వస్తున్నాయి. పిచ్‌ల నుంచి వసతుల వరకూ ఏవీ కూడా సరిగ్గా లేవనేది క్రికెటర్ల అభిప్రాయమని క్రీడా వర్గాలు తెలిపాయి. ఇటువంటి వార్తలపై ఐసీసీ స్పందించింది. "ప్రాక్టీస్ సదుపాయాలకు సంబంధించి ఇప్పటి వరకు ఎవరి నుంచి ఫిర్యాదులు అందలేదు. ఫెసిలిటీస్ గురించి ఆందోళన తమ వద్దకు రాలేదు" అని ఐసీసీ స్పందించింది.

**యూఎస్‌కు చేరిన కోహ్లీ..**

ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన తర్వాత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ బ్రేక్ తీసుకున్నాడు. లండన్ వెళ్లినట్లు వార్తలు వచ్చాయి. టీ20 ప్రపంచ కప్ కోసం ఇప్పటికే టీమ్‌ఇండియా అమెరికాకు వచ్చిన సంగతి తెలిసిందే. కోహ్లీ కూడా లండన్ నుంచి స్వదేశానికి వచ్చాడు. ముంబయి నుంచి బయల్దేరి యూఎస్‌లో అడుగు పెట్టేశాడు. దీంతో '%+బాూ%' వచ్చేశాడని.. కోహ్లీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తున్నారు.

# 'మా దేశంలో నెపోటిజం స్థాయి ఇదీ'.. పాక్ క్రికెటర్ ఎంపికపై ఫ్యాన్స్ ఫైర్



పాకిస్థాన్ వికెట్ కీపర్ అజామ్ ఖాన్‌పై ఆ దేశ అభిమానులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. టీ20 ప్రపంచ కప్ ముంగిట.. ఇంగ్లాండ్‌తో ఇటీవల ముగిసిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఐదు బంతులను ఎదుర్కొని డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు.ఇటు కీపింగ్‌లోనూ ఘోరమైన ప్రదర్శనతో నిరాశపరిచాడు. కనీసం బంతిని పట్టుకొనేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలో ఇలాంటి క్రికెటర్‌ను పొట్టి కప్ కోసం ఎంపిక చేయడంపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు వస్తున్నాయి. మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ కుమారుడు కావడం వల్లే అజామ్‌ను ఎంపిక చేశారని కామెంట్లు చేస్తున్నారు."మా దేశంలో బంధు ప్రీతి ఎంత భయకరంగా ఉందో తెలియజేసేందుకు అజామ్ ఖాన్ ఎంపికే ఉదాహరణ. ప్రతి విభాగంలో నిబంధనలను పాటించే వారే లేరు. ఇలాంటి ఆటగాళ్లను ఎంపిక చేసిన వారు సిగ్గుపడాలి. ఇదేదో పొరపాటున జరిగింది కాదు. క్రిమినల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని జైలుకు పంపాలి""అంతర్జాతీయ క్రికెట్‌లో అజామ్ ఖాన్ ఆడటం చాలా కష్టం. ద్వైపాక్షిక సిరీసుల్లోనే ఇలా తడబాటుకు గురైతే.. ప్రపంచ కప్ వేదికల్లో ఇంకెలా ఆడతాడు?""అతడిని బలవంతంగా జట్టులోకి పంపినట్లు ఉన్నారు. ఇలాంటి ఫిట్‌నెస్‌తో ఎలా ఎంపిక చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న?"

**తొలి కెప్టెన్‌గా బాబర్ అజామ్ ఘనత**

టీ20ల్లో 2,500ం స్కోరు చేసిన తొలి కెప్టెన్‌గా బాబర్ అజామ్ రికార్డు సృష్టించాడు. సారథిగానే 2,520 రన్స్ రాబట్టాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టీ20 మ్యాచ్‌లో 22 బంతుల్లో 36 పరుగులు చేశాడు. దీంతో పొట్టి ఫార్మాట్‌లో 4,023 పరుగులు చేసినట్లైంది. అంతర్జాతీయంగా రెండో బ్యాటర్‌గా నిలిచాడు. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (4,037) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (3,974) వీరిద్దరి తర్వాత ఉన్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో ఎవరు ఎక్కువ పరుగులు చేస్తే.. వారే టాప్‌లో ఉండేందుకు అవకాశం ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com